






# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక :107 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 22 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 107 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 22 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నా క్యారెక్టర్ అసాసినేషన్ జరుగుతోంది



పెన్ పవర్ డెస్క్:పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా తను రోడ్ షో చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది రోడ్ షో కాదని అల్లు అర్జున్ అన్నారు. తన క్యారెక్టర్ అసాసినేషన్ జరుగుతోందని అన్నారు. క్యారెక్టర్ అసాసినేషన్ జరుగుతుంది. ఘటన జరిగిన తర్వాత చాలా బాధతో ఉన్నానని, ప్రతిరోజు అబ్బాయి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. అన్ని ఈవెంట్స్ వదిలేసి..ఎక్కడికి వెళ్లలేక పోతున్నానని తెలిపారు. నేను ఏదో

వివరాలు 2లో..



# మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

**అల్లూరి జిల్లాలో పవన్ పర్యటన**
**బల్లగరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**ఓట్ల కోసం తాము పనిచేయడంలేదని స్పష్టీకరణ**



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. "ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.

## ఉచిత బస్సు పథకం... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!

- మహిళలకు ఉచిత బస్సు పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు
- రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు సభ్యులుగా సబ్ కమిటీ



పెన్ పవర్ డెస్క్:ఏపీ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు

వివరాలు 2లో..

## రైతులకు గుడ్ న్యూస్.. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు



పెన్ పవర్ డెస్క్: రైతులకు శుభవార్త చెప్పారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారాయన. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు.

వివరాలు 2లో..

## ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి నియామకం

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా మధుమూర్తి నియమి తులయ్యారు. మూడేళ్లపా టు ఆయన ఈ పదవిలో కొనసాగ నున్నారు. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ప్రొఫెసర్ మధుమూర్తి ప్రస్తుతం వరంగల్ ఎన్ఐటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా ఉన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం జాగర్లమూడికి చెందిన మధుమూర్తి విశాఖపట్నంలో విద్యనభ్యసించారు. ప్రస్తుతం హనుమకొండలో ఉంటున్నారు. ఇక ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే అప్పటి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగానే ఉంది. వైస్ ఛైర్మన్ రామమోహన్‌రావు ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.

## పీలో మరోసారి భూకంపం.. ప్రకాశం జిల్లాలో స్వల్ప భూప్రకంపనలు



- ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో కంపించిన భూమి
- ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకొచ్చిన జనాలు
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5గా నమోదు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో పలు చోట్ల భూమి కంపించింది. దీంతో జనాలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు.

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ కు కంగ్రాట్స్ చెప్పిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ

- మారుమూల గిరిజన గ్రామం బాహుజోలలో పర్యటించిన పవన్
- బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- మీ అంకితభావం ప్రశంసనీయం అంటూ మాజీ జేడీ ట్వీట్



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిన్న పార్వతీపురం మన్యం జిల్లాలో ని బాహుజోల అనే మారుమూల గిరిజన గ్రామంలో పర్యటించి, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తెలిసిందే. దీనిపై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. గిరిజన

వివరాలు 2లో..

## చాగంటికి మరో బాధ్యతను అప్పగించిన ఏపీ ప్రభుత్వం

- విద్యార్థులు - నైతిక విలువల సలహాదారుగా చాగంటి నియామకం
- ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన చాగంటి
- విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు పుస్తకాలు తయారు చేసే బాధ్యతను అప్పగించిన ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్: ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావును విద్యార్థులు – నైతిక విలువల సలహాదారుగా ఏపీ ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. కేబినెట్ హోదా కలిగిన ఈ బాధ్యతలను ఆయనకు ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా

వివరాలు 2లో..

## తొక్కిసలాట జరిగిందని చెబితే, మన సినిమా హిట్టయినట్టే అన్నాడట...

### అల్లు అర్జున్ పై అక్బరుద్దీన్ ఫైర్

- అసెంబ్లీలో అక్బరుద్దీన్ ప్రసంగం
- అల్లు అర్జున్ పేరెత్తకుండా తీవ్ర విమర్శలు
- తాము కూడా బహిరంగ సభలకు వెళుతుంటామని వెల్లడి
- కానీ తొక్కిసలాటలు జరగకుండా జాగ్రత్తపడతామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పై పరోక్షంగా ధ్వజమెత్తారు. పుష్ప–2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిందని ఆ హీరోకు పక్కనున్న వాళ్లు చెప్పారని, అలాగైతే మన సినిమా హిట్టయినట్టేనని ఆ హీరో అన్నట్టు తనకు తెలిసిందని వెల్లడించారు. "నాకున్న సమాచారం మేరకు... ఆ హీరో థియేటర్ కు వచ్చి సినిమా చూస్తుంటే... బయట

వివరాలు 2లో..

## జగన్ కు బర్త్ డే విషెస్ చెప్పిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు అంటా రు.. కానీ, ఏపీ సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ లు .. ఇద్దరు ఆగర్భ శత్రువులా అన్న అనుమానం వచ్చేంత రేంజ్ లో రివెంజ్

వివరాలు 2లో..

## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

- గత ప్రభుత్వం రూ.6.40 లక్షల కోట్లు అప్పు చేసిందన్న రేవంత్ రెడ్డి
- సీఎం గోబెల్స్ ను మించిపోయారన్న హరీశ్ రావు
- తాము చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లే అని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ.6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు. "కాంగ్రెస్ మంత్రులు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ చైనాల మధ్య పరిస్థితులు మెరుగవుతున్నాయని అనుకుంటున్న తరుణంలో చైనా తన వంకర బుద్ధిని మరోసారి బయట పెట్టుకుంటుంది. భారత్‌తో ఉన్న సరిహద్దుల వెంబడి చైనా ప్రాభల్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. భూటాన్‌లోని డోక్లామ్ సమీపంలో భారత్-చైనా ప్రతిష్టంభన ఏర్పడిన దాదాపు 8 సంవత్సరాల తర్వాత, వ్యూహాత్మక ప్రదేశానికి సమీపంలో చైనా గ్రామాలను నిర్మిస్తోంది. ఇప్పటికే, సుమారు 22 గ్రామాలను నిర్మించినట్లు ఉపగ్రహ డేటాలో గుర్తించారు. ఈ 22 గ్రామాల్లో 8 గ్రామాలు భూటాన్‌లోని డోక్లామ్ పీఠభూమికి దగ్గరగా ఉన్నాయి. ఈ గ్రామాలు భారత సరిహద్దుకు సమీపంలో? చైనా క్లెయిమ్ చేస్తున్న వ్యూహాత్మక లోయల్లో, కొండల్లో ఉన్నట్లు తెలుస్తోంది. "చికెన్ నెక్" అనే పేరుతో పిలిచే సిలిగురి కారిడార్‌కు ఇది దగ్గరగా ఉంది. ఈ ప్రాంతం? భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుండి ఈశాన్య భారతదేశానికి వెళ్లే ఎంట్రీ ద్వారంగా పిలుస్తారు. అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాల ప్రకారం, 2020 నుండి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా గ్రామాలు కనిపిస్తున్నాయి. అలాగే, ఈ గ్రామాలకు సమీపంలో చైనా సైనిక స్థావరాలు, అవుట్‌పోస్టులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భూటాన్ భూభాగంలో చైనా నిర్మించిన అతిపెద్ద గ్రామాల్లో జివు అనే గ్రామం ఒకటి. నివేదికల ప్రకారం, ఈ గ్రామం సాంప్రదాయ భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని పచ్చిక బయళ్లలో త్షేతాంగ్ఖా అని పిలిచే ప్రాంతంలో అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు ఎటువంటి కచ్చితమైన సమాచారం అందుబాటులోకి రాలేదు. అయితే, 2017లో భారత్-చైనా సరిహద్దు సమస్యలో భాగంగా ఈ భూభాగంలో ప్రతిష్టంభన ఏర్పడింది. భారత్-చైనా-భూటాన్ దేశాల మధ్య ఉన్న డోంగ్లాంగ్ ట్రైజంక్షన్ ఇది. డోక్లామ్‌పై భూటాన్-చైనాల మధ్య కూడా వివాదం ఉంది. కానీ, ఇది భారత్‌కు అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతం. ఈ సరిహద్దుకు సమీపంలోని డోంగ్లియాంగ్ కాయోచాంగ్ అనే ప్రదేశం పక్కన ఉన్న డోక్లామ్‌లో చైనా నిర్మాణాలున్నాయనే కారణంతో భారత సాయుధ దళాలు, పీపుల్స్ లిబరేషన్ మిలిటరీ ఆఫ్ చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొంది. డోక్లామ్‌లో చైనా సైన్యం వివాదాస్పద ప్రదేశంలో రోడ్డు నిర్మాణం చేపట్టి? భారత్ వైపుగా దాన్ని నిలిపేసింది. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. నిర్మాణం ఆపాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామం తర్వాత, 2017 జూన్ 16 నుంచి భారత్-చైనా సైనికుల మధ్య 73 రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 2017 ఆగస్టు 28న విదేశీ వ్యవహారాల శాఖల ముఖాముఖి చర్చల తర్వాత ఈ ప్రాంతం నుండి వైదొలగుతున్నట్లు చైనా ప్రకటించింది. ఇక, భారత్-చైనా మధ్య ప్రతిష్టంభన ముగిసే సమయానికి రెండు దేశాల సైనిక బలగాలు ఈ ప్రాంతం నుండి వెనక్కి తగ్గడానికి ఒప్పుకున్నాయి. కానీ, ఇటీవలి సంవత్సరాల్లో సేకరించిన ఉపగ్రహ చిత్రాలు చైనా అసలు స్వరూపాన్ని మరోసారి బయటపెట్టాయి. డోక్లామ్ చుట్టూ చైనా నిర్మాణాలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మాత్రం ఇప్పటి వరకూ స్పందించ లేదు. నిజానికి, చికెన్ నెక్ అని పిలుస్తున్న ఈ ప్రాంతం భారతదేశానికి చాలా ముఖ్యమైన ప్రాంతం. ప్రత్యేకించి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా నిర్మాణాలు? చికెన్ నెక్ అయిన సిలిగురి కారిడార్‌ను కలిపే ప్రమాదం పెరుగుతుంది. ఇది భారతదేశంలోని ఇరుకైన కారిడార్‌లలో ఒకటి. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి చుట్టూ ఉన్న చికెన్ నెక్ భూభాగాన్ని భౌగోళిక-రాజకీయ, భౌగోళిక-ఆర్థిక కారిడార్‌గా పేర్కొంటారు. ఇది ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలను భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలకు కలిపే కీలక ప్రవేశ ద్వారం. ఇక్కడ చైనా ప్రాభల్యం పెరిగితే అది ఈశాన్య భారత్‌లో ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఇప్పటికే, మణిపూర్ అల్లర్లలో చైనా హస్తం ఉందనే సందేహాల మధ్య ఇక్కడ చైనా ఉనికి మరింత ప్రమాదాన్ని సృష్టించే అవకాశం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, భూటాన్ అధికారులు కూడా భూటాన్ భూభాగంలో చైనీస్ నివాసాల ఉనికిని ఖండించారు. 2016 నుండి, భూటాన్ కూడా చైనాలో భాగమేనని చైనా మొండిగా వాదిస్తోంది. ఈ భూభాగంలో మొదటిసారిగా ఒక గ్రామాన్ని నిర్మించినప్పుడు కూడా భూటాన్ వ్యతిరేకించింది. కానీ, చైనా కార్యకలాపాలను మాత్రం నిలువరించలేకపోయింది. తర్వాత, పరిణామంలో? చైనా అధికారులు 22 గ్రామాల్లో 2 వేల 284 రెసిడెన్షియల్ యూనిట్లను పూర్తి చేశారు. అలాగే, దాదాపు 7 వేల మందిని ఆ గ్రామాల్లోకి పంపించి, పూర్తి స్థాయి గ్రామాలుగా తీర్చిదిద్దారు. దీనిపైన, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ పరిశోధకులు? "ఫోర్స్‌ఫుల్ డిప్లమసీ: చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్" అనే ప్రత్యేక రిపోర్టును తయారు చేశారు. చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్"లో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. గతంలో భూటాన్‌లో ఉన్న భూభాగంలో? చైనా దాదాపు 825 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ భూభాగం భూటాన్ మొత్తం భూభాగంలో 2% కంటే కొంచెం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గ్రామాల్లో? చైనాకు చెందిన అధికారులు, నిర్మాణ కార్మికులు, బోర్డర్ పోలీసులు, సైనిక సిబ్బంది నివాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ గ్రామాలన్నీ చైనాలోని పట్టణాలకు వెళ్లే రోడ్లతో అనుసంధానించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక, 2023 ప్రారంభం నుండి ఈ ప్రాంతంలో మరో ఏడు కొత్త స్థావరాలు నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ అనుబంధ ప్రాంతాల్లో మరింత వేగంగా ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే, ఇందులో మూడు గ్రామాలను పట్టణాలుగా అప్‌గ్రేడ్ చేయబోతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ చర్యలతో ముందుగా? భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని డోక్లామ్ పీఠభూమి, పరిసర ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, చైనా లక్ష్యంగా తెలుస్తోంది. వీటిని ఆక్రమించుకున్న తర్వాత భారత్‌లోని పలు ఈశాన్య ప్రాంతాలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. డోక్లామ్ సమీపంలో చైనా చర్యలు ఒక్క భారతదేశానికే కాదు.. భూటాన్ సార్వభౌత్వానికి కూడా సవాలుగా ఉంది. ఇప్పటికే భూటాన్‌లోని చాలా వరకూ భూభాగాన్ని చైనా ఆక్రమించేసింది. ఇప్పుడు, చైనా గ్రామాల నిర్మాణం పేరుతో అటు భూటాన్ భూభాగాన్ని స్వాధీనంలోకి తెచ్చుకుంటూనే? మరోవైపు, భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తోంది. ఇటీవల, చైనా-భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగవుతున్నాయనే తరుణంలో ఇలాంటి రెచ్చగొట్టే చేష్టలు మరింత ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ 21న, ఒంఅలో ఘర్షణ పాయింట్లుగా ఉన్న డెమ్‌చోక్, డెప్సాంగ్ వద్ద ఫ్రంట్‌లైన్ దళాలను విడదీయడానికి రెండు దేశాలూ ఒక అవగాహనకు వచ్చాయి. రెండు రోజుల తర్వాత, భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాలో బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కలుసుకున్నారు. దీనితో, సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి? ద్వైపాక్షిక సంబంధాలను నార్మలైజ్ చేయడానికి రెండు దేశాల యంత్రాంగాలు అంగీకరించారు. తాజాగా, డిసెంబర్ 18న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌ని కలిశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ కూడా చేశారు. సరిగ్గా, ఇలాంటి తరుణంలోనే చైనా మళ్లీ తన వంకర బుద్ధిని చూపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మరోసారి చైనా, భారత్ మధ్య సంబంధాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

# నా క్యారెక్టర్ అసాసినేషన్ జరుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

తప్పుగా మాట్లాడినట్లు ప్రచారం చేస్తున్నారని, కాళ్లు చేతులు ఇరిగినా పర్లేదు అని నేను మాట్లాడినట్లు చెబుతున్నారని.. ఆ మాటలు వింటే బాధ అవుతుందని అన్నారు. ఏం చేసినా ఫ్యాన్స్ కోసం, వారిని సంతోష పెట్టడం కోసమే చేస్తానని, అలాంటిది అలా ఎలా మాట్లాడతానని అన్నారు. తెలుగు వాళ్ల పరువు నిలబెట్టాలనే ప్రయత్నం చేస్తున్నానని, ఫ్యాన్స్ కు ఇబ్బంది కలిగే పని ఎందుకు చేస్తానని అన్నారు. పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా తను రోడ్ షో చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది రోడ్ షో కాదని అల్లు అర్జున్ అన్నారు. సంధ్య థియేటర్ కు దగ్గర్లో కారు ఆగిపోయిందని.. తన కోసం వచ్చిన అందరి కోసం ఒక గెస్చర్ ఇచ్చానని తెలిపారు. అంతమంది వచ్చినపుడు నేను లోపల దాక్కుంటే వాళ్లకు నేను ఏమిచ్చినట్లు.. అందుకోసమే నేను బయటికొచ్చి చేతులు ఊపుతూ ముందుకు వెళ్లమని చెప్పానని.. బాధ్యతగా వ్యవహరించానని తెలిపారు. ఫ్యాన్స్ కు తాను చెబితేనే వెళ్తారని పోలీసులు కూడా చెప్పడంతో బయటకి రావడం జరిగిందని అన్నారు. బాధ్యతగా అందరినీ ముందుకు వెళ్లాలని చెప్పినట్లు తెలిపారు.

తన వ్యక్తిత హననం జరుగుతుందని, అందుకోసమే ఈ ప్రెస్ మీట్ పెట్టినట్లు అల్లు అర్జున్ తెలిపారు. సంధ్య థియేటర్ దగ్గర జరిగింది అనుకోని యాక్సిడెంట్ అని, అందులో ఎవరి తప్పు లేదని అన్నారు.

# పవన్ కళ్యాణ్ కు కంగ్రాట్స్ చెప్పిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ

- మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లో పర్యటించినందుకు మీకు శుభాభినందనలు అంటూ పవన్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. గిరిపుత్రుల అభివృద్ధి కోసం మీ అంకితభావం నిజంగా ప్రశంసనీయం అని కొనియాడారు. "గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన 46, 244, 244ఏ, 275(1) అధికరణల్లోని నిబంధనలు వారికి విద్య, భూ హక్కులు, సంక్షేమం కల్పించాలని సూచిస్తున్నాయి. గిరిజన సంక్షేమం కోసం నిధులకు గిరిజన ఉప ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం, గిరిజన వ్యవహారాల పథకాలు, జిల్లా ఖనిజ లవణాల ఫౌండేషన్ కీలక వనరులుగా ఉన్నాయి. గిరిజనులకు కేటాయించిన నిధులు అట్టడుగుస్థాయి వరకు చేరేలా, గిరిజన పథకాలు సమర్థవంతంగా అమలు చేసేలా మీ నాయకత్వంలో కృషి జరుగుతుందని ఆశిస్తున్నాను" అంటూ లక్ష్మీనారాయణ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# జగన్ కు బర్త్ డే విషెస్ చెప్పిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

పాలిటిక్స్ నడుపుతుంటారు. అంతటి రాజకీయ వైరం ఉన్న ఇద్దరు ఒకరికొకరు విష్ చేసుకోవడం చాలా రేర్. కానీ.. రాజకీయ వైరాన్ని పక్కన పెట్టి జగన్ బర్త్ డే విషెస్ చెప్పారు సీఎం చంద్రబాబు. (డిసెంబర్ 21, 2024 ) పుట్టిన రోజు జరుపుకుంటున్న జగన్‌కు ట్విట్టర్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు. వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నానంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు చంద్రబాబు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సెలెబ్రేషన్స్ చేస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు,

అన్నదానాలతో జగన్ పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు బర్త్ డే విషెస్ తెలిపారు. ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. వైసీపీ కీలక నేత విజయసాయి రెడ్డి కూడా సోషల్ మీడియాలో జగన్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు.

# పీలో మరోసారి భూకంపం.. ప్రకాశం జిల్లాలో స్వల్ప భూప్రకంపనలు

- మొదటి పేజీ తరువాయి

శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెప్పారు. ముండ్లమూరు ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఇళు ఌ, ప్రభుత్వ ఆఫీసుల నుంచి జనాలు బయటకు పరిగెత్తారు. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలను భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా రిక్టర్ స్కేల్ పై 5 తీవ్రత కలిగిన భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. గోదావరి పరిసర ప్రాంతాలతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి.

# రైతులకు గుడ్ న్యూస్.. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు

- మొదటి పేజీ తరువాయి

భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

# చాగంటికి మరో బాధ్యతను అప్పగించిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

కలిశారు. ఆ తర్వాత ఆయన బాధ్యతలను స్వీకరించారు. తాజాగా చాగంటికి ఏపీ ప్రభుత్వం మరో కీలక బాధ్యతను అప్పగించింది. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంచేందుకు చాగంటితో ప్రభుత్వం ప్రత్యేకంగా పుస్తకాలను తయారు చేయించి, విద్యార్థులకు పంపిణీ చేయనుంది. రెండు రోజుల క్రితం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు చాగంటికి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నట్టు చాగంటి తెలిపారు. పిల్లలకు ఉపయోగపడేలా నాలుగు మంచి మాటలు చెప్పాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను స్వీకరిస్తున్నానని చెప్పారు. పదవుల కోసం తాను ఒప్పుకోలేదని... తన మాటలతో పిల్లలకు మేలు జరిగితే చాలని అన్నారు.

# ఉచిత బస్సు పథకం... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!

- మొదటి పేజీ తరువాయి

జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది.

ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది.

# అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

- మొదటి పేజీ తరువాయి

ఒక్కరూ సరైన మాట మాట్లాడరు... జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు... ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటిరోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు... అసలు కథ ఏంటంటే... ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే.

ఇదే మాట నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు.

# తొక్కిసలాట జరిగిందని చెబితే, మన సినిమా హిట్టయినట్టే అన్నాడట...

- మొదటి పేజీ తరువాయి

తొక్కిసలాట జరిగిందని పోలీసు అధికారులు వచ్చి ఆ హీరోకు చెప్పారు. ఒక మహిళ మృతి చెందిందని, ఒక బాలుడు కిందపడిపోయాడని వారు ఆ హీరోకు వివరించారు. దాంతో ఆ హీరో ఆనందంగా... ఇక మన సినిమా హిట్టయినట్టే అన్నాడట. ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది, ఆ పిల్లవాడు తీవ్ర గాయాల పాలయ్యాడు... అయినా గానీ ఆ హీరో థియేటర్లో కూర్చుని సినిమా చూస్తూనే ఉన్నాడు. థియేటర్ బయటికి వచ్చి కూడా వాహనం పైనుంచి చేయి ఊపుతూ వెళ్లాడంటే ఏమనాలి? ఇది మానవీయ వైఖరేనా? నేను కూడా బహిరంగ సభలకు హాజరవుతుంటాను... ఆ సభలకు వేలాదిగా ప్రజలు వస్తుంటారు... కానీ ఎక్కడా తొక్కిసలాట జరగకుండా జాగ్రత్త పడతాను. నా చుట్టూ ఉన్న సెక్యూరిటీ వాళ్లు ప్రజలను నెట్టివేయకుండా చూసుకుంటాను" అని అక్బరుద్దీన్ వివరించారు.

## కన్నీళ్లు పెట్టుకున్న అల్లు అర్జున్

సంధ్యా థియేటర్ ఘటన కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ ఎమోషనల్ అయ్యాడు. నేను ఫ్యాన్స్ ను సంతోష పెట్టేందుకే మేం సినిమాలు తీస్తున్నాం..సంధ్యా థియేటర్ ఘటన రేవతి, ఆమె కొడుకు ప్రాణాపాయ స్థితిలో ఉంటే నేను సినిమా చూస్తున్నానని ప్రచారం సాగుతోంది.. ఇది ఎంతో బాధించిందన్నారు అల్లు అర్జున్.

సంధ్యా థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హీరో అల్లు అర్జున్ వల్లే ప్రమాదం జరిగింది. ఓ ప్రాణం పోయిందని. సెలబ్రిటీ పబ్లిక్ లోకి వచ్చేటపుడు పర్మిషన్ తీసుకోవాలని.. లేకుండా ఇలాగే జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్.. తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని కన్నీరు పెట్టారు. పాజిటివ్ ఇంటెన్షన్ తో చేసినా కూడా ఇది ప్యూర్లీ యాక్సిండెంటల్.. థియేటర్ కు వచ్చిన జనాలను ఎంటర్ టైన్ చేయడమే నా లక్ష్యం.. థియేటర్ మాకు టెంపుల్ లాంటిది.. అలాంటి థియేటర్ లో ఏదైనా జరిగితే ఏదైనా జరిగితే బాధపడకుండా ఉంటామా అని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు. నా క్యారెక్టర్ అసాసినేషన్ జరుగుతోంది..నా క్యారెక్టర్ ను తప్పుగా క్రియేట్ చేస్తున్నారు. నేను చాలా బాధపడుతున్నాను.. అన్ని ఈవెంట్లు వదిలేసి ఇంట్లో కూర్చు న్నానని అల్లు అర్జున్ అన్నారు. ఇరువైఏళ్లుగా సంధ్యా థియేటర్ కు వెళ్తున్నాను. ఎప్పుడు ఇలాంటి సంఘటన జరగలేదు. సంధ్యాథియేటర్ సంఘటన దురదృ ష్టకరం..నాకు ఎంతో బాధ కలిగించిందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు.

# బీర్ బాటిల్లో పేరుకుపోయిన చెత్త.. లబోదిబోమన్న మద్యం ప్రియుడు..

మహబూబాబాద్ జిల్లాలో ఓ మద్యం ప్రియుడికి షాక్ తగిలింది.. చిల్డ్ బీర్ తాగి సేదతీరుదామనుకున్న యువకుడికి బీర్ బాటిల్లో పేరుకుపోయిన చెత్తను చూసి దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. శనివారం ( డిసెంబర్ 21, 2024 ) మహబూబాబాద్ జిల్లా గూడూరులో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. గూడురోలని శ్రీ వెంకటేశ్వర వైన్ షాపులో బీరు కొనుగోలు చేసిన యువకుడు బీర్ బాటిల్ మూత తీసి చూడగా.. చెత్త భారీ మొత్తంలో కదలాడుతుండడంతో అవాక్కయ్యాడు. దీంతో షాపు ముందు ఆందోళనకి దిగాడు యువకుడు. చివరకు చెత్త బీరుకు బదులు మరో బీరు ఇవ్వడంతో అక్కడ నుంచి వెళ్లిపోయిన బాధితుడు. బీర్ బాటిల్లో చెత్త, పురుగులు, కప్పలు వంటివి రావటం తరచూ జరుగుతోంది. ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతున్న క్రమంలో ఆందోళన చెందుతున్నారు మద్యం ప్రియులు. ఫుడ్ సేఫ్టీ అధికారుల తరహాలో ఎక్సయిజ్ శాఖ అధికారులు కూడా డిస్టిలరీస్ లో తనిఖీలు చేపట్టి నాణ్యతా ప్రాణాలు పాటించని డిస్టిలరీస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు మద్యం ప్రియులు.

# చేయని తప్పులకు నిందలా..

## ప్రతిపక్షంలో రాక్షసుడితో పోరాటం చేశాం

## ఆ రాక్షసుడితో లోపాయికారి ఒప్పందం అనడం కష్టంగా ఉంది

## వైసీపీ అరాచకాలను వదిలే ప్రసక్తే లేదు

## తప్పులు చేసిన వారి అంతు తేలుస్తాం

## మనసులు గాయపరిచేలా కథనాలు బాధాకరం

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 21**

ప్రతిపక్షంలో కేసులు పెట్టించుకుని రాక్షసుడితో పోరాటం చేశాం. ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుంచే వైసీపీ అరాచకాలపై కొరడా ఝులిపిస్తున్నా. అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతూ వైసీపీ అక్రమాలను వెలికితీస్తున్నా. తప్పులు చేసిన మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురు వైసీపీ నాయకులపై కేసులు నమోదయ్యాయి. అక్రమణలను గుర్తించి ఆ కట్టడాల తొలగింపు చర్యలు చేపట్టా. ఇలా వైసీపీ అరాచక, అక్రమాలపై చర్యలు తీసుకుంటుంటే ఆ రాక్షసుడితో రాజీపడినట్లుగా ఆరోపణలు చేస్తూ కథనాలు రావడం మనస్సు గాయపరచిందంటూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథిగృహంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై వేసిన నిందలు కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. అందులో భాగంగా రాజీవ్ నగర్ కాలనీలో వైసీపీ అక్రమ కట్టడాలను తొలగింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసి ఆదాయాన్ని గణనీయంగా పెంచుతూ వస్తున్నామని తెలిపారు. స్వర్ణముఖి నది ఒడ్డున రోడ్డును ఆక్రమించి చేసిన కట్టడాల తొలగింపునకు శ్రీకారం చుట్టితే మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హంగామా సృష్టించి అధికారులపై బూతు పురాణంతో చిందులేసిన ఘటనపై కేసు కూడా నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. దక్షిణ కైలాసనగర్ లో మాజీ ఎమ్మెల్యే బావమరిది దౌర్జన్యంగా ఆక్రమించుకున్న భూమిని సంబంధిత వ్యక్తులకు ఇప్పించిన విషయాన్ని తెలియజేశారు. రేణిగుంట మండలంలో ఏకంగా 142 అక్రమ కట్టడాలను ఒకే రోజు తొలగించామని చెప్పారు. ఇవేకాకుండా మున్సిపల్ పరిధిలో పలు అక్రమ కట్టడాలను గుర్తించామని అయితే ఇది వరకు పనిచేసిన కమిషనర్ రమేష్ బాబు వారిని జాగ్రత్త పరచి కోర్టుకు వెళ్లేలా చేశారని తెలిపారు. దీనివల్ల ఆ అక్రమ నిర్మాణాల కూల్చివేత ఆగిందన్నారు. వైసీపీ ఆక్రమాలను ఏ ఒక్కటీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ ఆరు నెలల కాలంలో వైసీపీ చేసిన అక్రమాలన్నింటిని గుర్తించి నివేదికను రూపొందించామని వివరించారు. ఇలా వైసీపీ అరాచకాలను వెలికి తీస్తూ.. కొరడా ఝులిపిస్తుంటే మాజీ ఎమ్మెల్యేతో రాజీపడినట్లు వార్తలు రావడం బాధాకరమన్నారు. కోర్టు కేసులు అడ్డంకీగా మారితే దానికి కారణం లోపాయికారి ఒప్పందం అనడం కష్టంగా ఉందన్నారు. నీతినిజాయితీగా పనిచేయడం నేర్చుకున్నా.. అటువంటి కుటుంబంలోనే నేను పుట్టాను తప్పులు చేయనని స్పష్టం చేశారు. మా పెద్దలు సంపాధించిన డబ్బులు, ఆస్తులు ఉన్నాయి.. నాకు స్వయంగా వ్యాపారాలు ఉన్నాయి ఒకరి వద్ద చేయిచాచి తీసుకుని తప్పులు చేసేంత దిగజారుడుతనంతో వ్యవహరించే స్థితిలో లేనని చెప్పారు. తాను తప్పులు చేస్తే నిర్భయంగా వార్త కథనాలు ప్రచురించండి.. ప్రసారం చేయండి బాధపడను సరిదిద్దుకుంటానన్నారు. కానీ చేయని తప్పులు చూపి నిందలు వేసి మాత్రం బాధపెట్టొద్దన్నారు. మనసులు గాయపరచే విధంగా వక్రీకరించడం చాలా కష్టమనిపిస్తోందన్నారు. పత్రికా ప్రతినిధులకు చేతులు జోడించి నమస్కరిస్తున్నా చేయని తప్పులు అపాదించి నిజాయితీని కించపరచవద్దని వేడుకుంటున్నానన్నారు. అప్పుడూ చెప్పా ఇప్పుడూ చెబుతున్నా వైసీపీ అరాచాకాలపై ఉక్కుపాదం మోపాం.. తప్పులు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు పూర్తయిన తర్వాత మళ్లీ మీడియా ముందుకొచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ భూఆక్రమణల వివరాలను వెల్లడిస్తానని చెప్పారు. కష్టపడి పనిచేస్తున్నా ప్రోత్సహిస్తే మరింత ఉత్సాహంగా ముందుకు పరుగులు తీస్తామని.. లేనిపోని నిందలేని నిరుత్సాహ పరచి అటంకాలు సృష్టించవద్దని కోరారు.

# పెన్ పవర్

నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

## - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 21**

శ్రీకాళహస్తిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌కు మెరుగైన వసతులు కల్పిస్తామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం బొజ్జల సుధీర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌ను పరిశీలించి, స్వయంగా విద్యార్థులను పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఎమ్మెల్యేకి వారి బాధలను తెలిపారు. హాస్టల్ నందు ఉండే రూము చాలా చిన్నదని, దానిలో 20 మంది ఉండాలని విద్యార్థులు, విద్యార్థులు పడే కష్టాలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే హాస్టల్లో మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌లో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వసతి గృహాలలో సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థినులకు భరోసా ఇస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు అంటు వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. మెరుగైన వసతులు కల్పించాలని వార్డెన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, హాస్టల్ వార్డెన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షా పై కాకుండా రాహుల్ గాంధీ పై కేసు నమోదు చెయ్యడం దుర్మార్గపు చర్య

## తలపా దామోదర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యగా కాంగ్రెస్ పార్టీ శ్రీ కాళహస్తి నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదర్ రెడ్డి అభివర్ణించారు శనివారం నాడు ఆయన శ్రీ కాళహస్తి పట్టణంలోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా ప్రవర్తన వల్ల భారత రాజ్యాంగం పట్ల బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. అంబేద్కర్ ని పదేపదే అవమానించి రాజ్యాంగాన్ని అవహేళన చేసిన బిజెపిని ప్రజలు క్షమించరని తలపా మండిపడ్డారు. రాజ్యాంగ రక్షకుడు రాహుల్ గాంధీ పై బిజెపి కేసు పెట్టడం హేయమైన చర్య అని తలపా విమర్శించారు. బిజెపికి కౌంట్ డౌన్ మొదలైందని అందువల్లనే ఇటువంటి దురాగాతాలకు పాల్పడుతోందని ఆక్షేపించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా పై చర్యలు తీసుకోకుండా, రాహుల్ గాంధీ పై అక్రమ కేసు నమోదు చేయడం ఏమిటని తలపా ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కు నూకలు చెల్లె రోజులు దగ్గర పడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి కక్ష సాధింపు చర్యలను విడనాడి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రజల మెప్పు పొందాలని తలపా దామోదర్ రెడ్డి హితువు పలికారు.

# శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో అభివృద్ధికి చర్యలు - ఎమ్మెల్యే బొజ్జల

**- శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 21.**

శ్రీకాళహస్తి ఆర్.టి.సి డిపో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్సు ప్రాంగణాన్ని శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు పెచ్చులూడిపడి ప్రమాదకరంగా ఉండడం, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు అక్కడ పనిచేసే వారికి, ప్రయాణికులకు కనీస వసతులు లేకపోవడం, బాత్రూములు లేకపోవడం పరిశీలించారు. వెంటనే సంబంధిత మంత్రివర్యులకి ఫోన్ చేసి



మాట్లాడి వెంటనే దీనికి అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని మంత్రివర్యులను కోరగా, దానికి మంత్రి సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులను పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆర్‌టిసి డిపో అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్‌టిసి ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆర్‌టిసి డిపోలో పనిచేసే సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్‌టిసి బస్‌స్టాండ్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు,ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా కొరతను తీర్చండి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 21**

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు ఆగడంతో ఒక్కసారిగా రైతులు పంటలకు ఎరువులు వేయడంతో యూరియా లేకపోవడం వలన కలుపు మందులు, గుళికలు, పాస్ పెట్, సల్ఫేట్, పొటాష్, మరియు క్రిమిసంహారక మందులు కలపడం వీలవుతుంది కానీ పెద్ద సైజు యూరియా రావడంతో రైతులు పై మందులను కలపడానికి ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు వెంటనే ఎక్కువ మోతాదులో సన్న యూరియాను అందజేసిన యెడల రైతులు వ్యవసాయానికి ఉపయోగించుకోగలరని గతంలో ముందున్న ప్రభుత్వం ఎటువంటి వ్యవసాయ పరికరాలు గాని ఎరువులు గాని అందజేసిన చరిత్ర లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని, అంతేకాకుండా వర్షాలకు దెబ్బతిన్న పంటలకు వ్యవసాయ అధికారులు స్పందించి నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఈ విషయం పై స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి విరూపాక్షపురం గ్రామం రెవెన్యూ సదస్సులో రైతుల గురించి తిరుపతి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి కూడా తేవడం జరిగింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రైతులకు అవసరమైన సన్న యూరియాను అందజేసి ఆదుకోవాలని కోరారు.

# కుటుంబ సమేతంగా శివయ్యను దర్శించుకున్న నెలవల విజయశ్రీ

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం కూతురు అల్లుడుతో కలిసి వచ్చిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం





**- శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 21**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ తన తండ్రి మాజి ఎంపి మాజి ఎమ్మెల్యే, మాజి టిటిడి బోర్డు మెంబర్ ప్రస్తుత సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం, తన భర్తతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పి.ఆర్.ఓ రవి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు






**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 21**

సంక్షేమ పథకాల సృష్టికర్త,ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పుల్లల చెరువు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో స్వప్రయోజనం కోసం ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు జీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. రాజకీయాల్లో వైయస్ జగన్ ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారని కొనియాడారు. రాజకీయాలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. జగన్ లేని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగ్య నాయక్, చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, సచివాలయ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు జానకి రఘు, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,పంది గంగరాజు, కాసిం వలి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదిలికి బైపాస్ రోడ్డు నిర్మించాలి

**రాష్ట్ర మంత్రి వీరాంజనేయ స్వామికి విజయలక్ష్మి వినతి**



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి కోరారు ఈ మేరకు ఆమె శనివారం నాడు పొదిలిలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుకు హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు జిల్లాకు నడికూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయని, అందువల్ల పొదిలిలో తరచుగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు అందువల్ల ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి మంత్రి వీరాంజనేయ స్వామిని కోరారు అలాగే పొదిలి నుండి టంగుటూరు కు మర్రిపూడి మీదుగా ఉన్న సింగల్ రోడ్డును డబల్ రోడ్డు గా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె మంత్రి వీరాంజనేయ స్వామి కి అందజేసిన వినతి పత్రంలో కోరారు అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వీరాంజనేయ స్వామి ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తో పాటు ఆమె భర్త డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## మోపాడు రిజర్వాయర్ సాగునీటి సంఘం చైర్మన్ వైస్ చైర్మన్‌కు అభినందనలు

**తెలిపిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహ రావు , ఇర్రి కోటిరెడ్డి.**



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 21**

మండలంలోని మోపాడు రిజర్వాయర్ సాగునీటి సంఘం శనివారం సమావేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాగునీటి సంఘం సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహ యాదవ్ ఎన్నికైన సందర్భంగా ఇరువురినీ పామూరు మండల టిడిపి అధ్య క్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు వారికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెం రమణయ్య, అడుసుమల్లి ప్రభాకర్, బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, మొర బోయిన హుస్సేన్ రావు, దేవరపు మాలాద్రి, తడిగిమల్ల సుబ్బారావు, వీరబాబు, దశరథ రామయ్య, టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్ట హాసంగా జగనన్న 52వ జన్మదిన వేడుకలు


**భారి కేక్ కటచేసి పంచిపెట్టిన వైకాపా శ్రేణులు**



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 21**

గిద్దలూరు మండలం వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కార్యాలయం లో శనివారం నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను అట్ట హాసంగా నిర్వహించారు . ఈ సందర్భముగా భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో పాల్గొన్న కడప లక్ష్మీ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంకేమం , అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి కలకాలం వర్ధిల్లాలని,మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు . గత ఇదేండ్ల కాలంలో ఎంతోమందికి సంక్షేమకార్యక్రమలు అందించి ప్రజా హృదయాల్లో స్థానం పొందారని , అట్లే అమ్మవడి , రైతు భరోసా లాంటి ఎన్నోకార్యక్రంమాలను ప్రవేశపెట్టిన ఘనత జగనన్నదే నన్నారు , ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైఎస్ఆర్సిపి కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, డాక్టర్ భూమా బాల నరసింహ రెడ్డి ,మానం వెంకటరెడ్డి ,బుర్ర కృష్ణారెడ్డి బి.ఓబుల్ రావు,ఈధార.పాండు రంగారెడ్డి,మనం.బాలరెడ్డి ,వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, సునీల్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ అభిమాను.

# మూలకు చేరిన కియోస్క్ యంత్రాలు



**పీసీపల్లి పెన్ పవర్ డిసెంబర్ 21**

రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసింది. రైతులకు ఎరువులు, విత్తనాలు, వివరాల సేకరణ కోసం కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేసినా అవి మూలకు చేరాయి. సాగు విస్తీర్ణం, ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు అవ సరం ఉన్నాయా లేదా అని సర్వే చేయకుండానే ప్రతి సచివాలయానికి ఒక ఆరేబీకేను, సొంత భావనాన్ని సైతం నిర్మించారు. వాటిని అందుబాటులోకి తీసుకువచ్చే వరకు తాత్కాలికంగా అద్దె భవనాల్లో, కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల్లో నిర్వహించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు పెద్ద ప్రయోజనం లేకున్నా ప్రజాధనం దుబారా చేస్తూ ఫర్నీచర్, కియోస్క్ యంత్రాలను పంపిణీ చేసింది. మండలం లో ఎక్కువ శాతం అన్ని కేంద్రా ల్లోనూ యంత్రాలు నిరుపయోగంగా దర్శన మిస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో వాటిని ప్రారంభించకుండానే మూలన పడేశారు. అదికారులు, సిబ్బందితో సంబంధంలేకుండా రైతులే ఆర్బికే లకు వచ్చి స్వయంగా తమకు అవసరమైన ఏరువులు, పురుగు మందులు, విత్తనాలు అవసరమైన పరిమాణంలో కియోస్క్ యంత్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. నేరుగా రైతు ఇంటికే వాటిని సరఫరా చేస్తారు. మార్కెట్లో పంటల ధరలు, వాతావరణ మార్పులు తదితర వివరాలు ఆర్బీకే పరిదిలో ఉన్న రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కియోస్క్ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించలేకపోవడం తో రైతులు తమకు అవసరమైన ఎరువులు, విత్త నాలు ఎలా నమోదు చేయాలో తెలియక పట్టించుకో లేదు. కొంత మంది నమోదు చేసుకున్నా ఇంటికి ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసింది లేదనీ రైతులు తెలుపుతున్నారు. ఆర్బి కేలకు కియోస్క్ యంత్రాలు సరఫరా చేసినా నేటికీ చాలా కేంద్రాల్లో ప్రారంభించలేదు. ఒక్కో యంత్రానికి సుమారు రూ.67 వేలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ల్యాప్ టాప్, మొబైల్ కి లేటెస్ట్ అప్ డేట్స్ తో యాప్ లో వచ్చాయని, దాంతో యంత్రాన్ని వాడడం లేదని అర్ బి కే సిబ్బంది చెబుతున్నారు. వీటికి బదులు కంప్యూటర్లు పంపిణీ చేసినా ఉప యోగ పడేవని రైతులు, సిబ్బంది తెలుపుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్రంలోని ప్రజల సమస్యల్ని పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు శనివారం నాడు పొదిలి మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ఎంతోమంది రైతులు భూ సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాల నే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పట్ల ప్రభుత్వం, అధికారులు పారదర్శకంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు అలాగే రాష్ట్రంలో భూ ఆక్రమణల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఆక్రమణల దారుల నుండి ప్రభుత్వ భూములను స్వాధీనపరుచు కొనేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు గత ప్రభుత్వ అసమర్ధ, అవినీతి పాలన వల్ల రాష్ట్రం అన్ని విధాల అధోగతిపాలైందని మంత్రి వీరాంజనేయ స్వామి విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని తిరిగి గాడిలో పెట్టేందుకు మేధాసంపత్తి కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టి కృషి చేస్తున్నారని మంత్రి వీరాంజనేయ స్వామి చెప్పారు పొదిలిలో కూడా ఆక్రమణలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని ముఖ్యంగా పొదిలిలోని చెరువు ప్రాంతాలు ఆక్రమణలకు గురైనట్లు తెలిసిందన్నారు చెరువు ప్రాంతాలను ఆక్రమణదారుల నుండి స్వాధీనపరచుకోవడం జరుగుతుందని ఇందులో వెనుకాడే ప్రసక్తే లేదని మంత్రి వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు అలాగే భూ ఆక్రమణల పట్ల జిల్లా స్థాయి అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా మంత్రి వీరాంజనేయ స్వామి ఆదేశించారు కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, పొదిలి మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, పొదిలి మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు, పొదిలి ఎంపీడీవో శోభన్ బాబు తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బారాలను తగ్గించాలి

## స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే రద్దు చేయాలి సిపిఎం. పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 21**

సిపిఎం పార్టీ ఆద్వయంలో శనివారం స్మార్టుమీటర్లు విద్యుత్ భారలపై ధర్నా నిర్వహించారు. కుమ్మరామం కట్ట సెంటర్ లో పెంచిన విద్యుత్ సర్దుబాటు, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను బిగించరాదని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ సర్దుబాటు, ట్రూ అప్ చార్జీలను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఎన్నికలు అయిన తర్వాత ప్రజల పైన దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై అదనపు భారం కూటమి ప్రభుత్వం మోపిందని అన్నారు. పెంచిన విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరాయించాలని డిమాండ్ చేశారు. వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ,వ్యవసాయ బోరులకు ,గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా రాబోయే రోజులలో పెద్ద ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. సెల్లుఫోన్లకు రీఛార్జి చేసుకున్నట్టుగానే స్మార్ట్ మీటర్కు రీఛార్జి చేసుకుంటేనే విద్యుత్ సరఫరా అవుతుందని అదనంగా వాడినప్పుడు అదనపు ఖర్చు కూడా వినియోగదారుడుపై పడుతుందని స్మార్ట్ మీటర్కు అయ్యే ఖర్చు వినియోగదారుడుపై కరెంటు బిల్లులోనే అదనంగా వేస్తారని తెలిపారు. స్మార్ట్ మీటర్లను బిగించడంతో ప్రజల పైన అదనపు భారం పడుతుందని అన్నారు. స్మార్టుమీటర్లను విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను పూర్తిస్థాయి రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ స్థానిక ప్రజానీకంతో కలిసి ఆందోళన, నిరసన కార్యక్రమం చేపడుతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి నర్సింలు డివిఎన్ మూర్తి బి పూర్ణ భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు జె ఆబెల్ ఓ లక్ష్మీనారాయణ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

***విద్యార్థులు తార్కిక ఆలోచనలు పెంపొందించుకోవాలి. క్యూబ్ సెట్టింగ్లో పోటీలు నిర్వహించి విజేతలు బహుమతులు అందజేత.***




**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 21**

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి (డిసెంబర్ 22) పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి ముందస్తు వేడుకలను ఆ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం చేస్తూ శ్రీనివాస రామానుజన్ ఆలోచనలను అందిపుచ్చుకుంటూ గణిత శాస్త్రంలో గొప్ప మేధావులు కావాలని కోరారు. ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు స్వరూప చారి మాట్లాడుతూ విద్యార్థులు తార్కిక ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. ఆ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్యూబ్ సెట్టింగ్ నందు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విశ్వరూప చారి ,నిర్మల కుమార్, రహమత్ ,నిర్మల కుమారి తో పాటు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి**



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని లక్ష్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు శనివారం నాడు మర్రిపూడి మండలం లోని అయ్యప్పరాజు పాలెం గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సుకు మంత్రి వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలను స్వీకరించి వాటికి శాశ్వతంగా పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు గత ప్రభుత్వ అసమర్ధ అవినీతి పాలన వల్ల భూ సమస్యలు ఎక్కువయ్యాయని మంత్రి చెప్పారు రైతులకు భూ సమస్యలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగపరుచుకోవడం ద్వారా భూ సమస్యల్ని లేకుండా చేసుకోవాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు, వివిధ శాఖ ల అధికారులు, మండల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ పథకాల అమలు జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం

**కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు.**

**కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేతలు కార్యకర్తలు.**

**వైసిపి ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు.**

**మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలంటూ ఎదురు చూస్తున్న ప్రజలు -కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు.**






**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు మాజీ ముఖ్యమంత్రి, జననేత ,వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైసిపి ప్రభుత్వ పరిపాలన రుజువు చేసిందని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి52వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జడ్పిటిసి వెంకట నాయుడు ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఆ కార్యక్రమానికి మండల వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంకయ్య చౌదరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, వైసిపి నాయకులు వి. మోహన్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా వెంకట నాయుడుతో పాటు ముఖ్య అతిథులు, నేతలు కార్యకర్తలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేక్ ను కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం వెంకట నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన సుపరిపాలన రుజువు చేసిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమైందని అన్నారు . పారదర్శకంగా పాలన అందించి కులం ,మతం ,వర్గం, ప్రాంతం, పార్టీ అనే తేడా లేకుండా నీతి నిజాయితీ తో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర దేశ చరిత్రలోనే ఆదర్శం ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు . వాలంటరీ వ్యవస్థ ను ప్రవేశపెట్టి లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందించి పేదలను అన్ని విధాల ఆదుకున్న గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని, ప్రభుత్వ విద్యాసంస్థలు ,వైద్య శాలలు ఎంతో అభివృద్ధి చెంది కార్పొరేట్ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకు తండ్రికి మించిన తనయుడు గా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. అయితే ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అవకాశం కల్పించారని అన్నారు .అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడపకముందే ఆ ప్రభుత్వం పై ప్రజలలో పూర్తి వ్యతిరేకత వచ్చిందన్నారు. తల్లికి వందనం , మహిళలకు నెలకు 1800, 50 సంవత్సరాల వయసు నిండిన వారికి పెన్షన్లు మంజూరు, రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ప్రయాణం, తదితర హామీల అమలు కనుచూపుమేలలో కనిపించడం లేదని ఆయన విమర్శించారు. మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోయి ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తూ తమను ఆదరించిన జగన్మోహన్ రెడ్డికి తీరని అన్యాయం చేశామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. రాబోవు రోజులలో ఎలాంటి ఎన్నికలు జరిగినా, వైసీపీ తిరుగులేని మెజార్టీతో విజయం సాధిస్తుందని, ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావటం తధ్యమని మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో జీవించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి కృషి చేసే అవకాశం భగవంతుడు ఆయనకు కల్పించాలని కోరుకుంటున్నట్లుగా వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో వైసీపీ నేతలు రవికుమార్, బండి ధర్మేంద్ర ,అవినాష్ ,ఖాజా( నేపాల్) తోపాటు పలువురు వైసిపి నేతలు అభిమానులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం 5.79 లక్షలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ. 5,79,610 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నాటు సారా బట్టి ధ్వంసం

**5 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**ఒక వ్యక్తి అరెస్టు**



**గిద్దలూరు, పెన్ పవర్ డిసెంబర్ 21**

ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ , ఈ ఎస్ టి ఎఫ్ మార్కాపుర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి , వారి వారి సిబ్బందితో కలిసి గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం . జయ రావు సిబ్బంది శనివారం నాడు గిద్దలూరు మండలం ఓబులాపురం తండా పరిధిలో గల అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేయుచున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద 5 లీటర్ల నాటు సారాయి ని స్వాధీనం చేసుకొని, సారాయి తయారీకి ఉపయోగించే 100 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ నాటు సారాయి తయారు చేయడం , అమ్మడం, కలిగి ఉండడం, రవాణా చేయడం ఆంధ్ర ప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం నేరం కనుక నాటు సారాయి తయారు చేయుచున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ప్రజల ప్రాణాలకు ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా అమ్మే వ్యక్తులు, తయారు చేసే వారి సమాచారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గిద్దలూరు తెలియ చేయవలసిందిగా జయరావు కోరారు.

# అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి తొలగించండి

**సబ్ కలెక్టర్ వెంకట త్రివి నాగ్ -ఉలిక్కిపడ్డ వ్యాపారులు**

**పెన్ పవర్, కంభం డిసెంబర్ 21**

కంభం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఇరువైపులా అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా ఆక్రమించడంపై సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇష్టానుసారంగా ఆక్రమించిన వారిపై సోమవారం లోపు అన్ని షాపు యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు .ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపైకి ఆయా షాపు యజమానులు ఇతరులు ఇష్టానుసారంగా ఆక్రమించిన వాటిని అధికారులు పరిశీలించడం జరిగింది. బస్టాండ్ నుండి కంభం పట్టణంలోకి పోయే వైపు బస్టాండ్ ఆక్రమణలు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో వ్యాపారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. క్రిస్టమస్ జనవరి పండగ అనంతరం తీస్తే బాగుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ కిరణ్ రెవెన్యూ సిబ్బంది ఎస్సై నరసింహ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.





# అభినందనీయులు కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్

**ఆధునికరణతో పోలీస్ స్టేషన్ ను తీర్చి దిద్దిన ఎస్సై.**

**పట్టణం తో పాటు పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్న ఎస్సై ఎం వి నాయక్.**

**శాంతి భద్రతల పరిరక్షణకు తనదైన శైలిలో దూసుకెళుతున్న యువ ఎస్సై -రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి.**

**ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ను సన్మానించి అభినందించిన**

**కొమరోలు ఎంఈఓ 2 వెంకటరత్నం అల్లినగరం హై స్కూల్ హెచ్ఎం దాసరి గురుస్వామి.**




**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 21**

పోలీస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు శాంతిభద్రల పరిరక్షణకు ,ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న కొమరోలు ఎస్సై ఎం వెంకటేశ్వర్లు నాయక్ అభినందనీయులని కొమరోలు ఎంఈఓ 2 బుర్ర వెంకటరత్నం అల్లినగరం లోని మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ప్రత్యేకంగా అభినందించారు. శనివారం ఎంఈఓ వెంకటరత్నం ,హెడ్మాస్టర్ గురుస్వామి కొమరోలు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ను సన్మానించి అభినందించారు గత సెప్టెంబర్ 19 తేదీన వెంకటేశ్వర్లు నాయక్ కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుండి ఆయన కొమరోలు పోలీస్ స్టేషన్ ఆధునికరణ ,శాంతి భద్రతల పరిరక్షణ ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు .అంతేగాక దొంగతనాలు ,ఆగతాయిలో ఆగడాలు ,అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి కృషి చేస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. దాతల సహకారంతో కొమరోలు పట్టణంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు తాటిచెర్ల మోటు తదితర ప్రాంతాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు .అనునిత్యం సీసీ కెమెరాలు మానిటరింగ్ చేస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. కొమరోలు పోలీస్ స్టేషన్ లోని ఎస్సై గదితోపాటు ప్రధాన హాల్ ను కూడా ఆధునికరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్లపై ఏర్పడిన గుంటలను పూడిపించడం రోడ్డు ఇరువైపులా రోడ్డు మలుపుల్లో దట్టంగా పెరిగి ఉన్న చిల్లచెట్లను తొలగింప చేయడం తదితర కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆటోవాలాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం, త్రిబుల్ రైడింగ్ చేసేవారిని గుర్తించడం హెల్మెట్ లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వాహనదారులకు హెచ్చరిస్తూనే జరిమానాలు విధించడం లాంటి కార్యక్రమాలు నిత్యం చేస్తున్నారు. గతంలో పనిచేసిన పోలీస్ అధికారులకు భిన్నంగా యువ ఎస్సై కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నందువల్ల పలువురు ఆయనను అభినందిస్తున్నారు. అందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు గురుస్వామి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు నాయక్ తనకు చిరకాల మిత్రుడని ,ఆయన ఎక్కడ పనిచేసిన శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకుండా ఎంతో కార్య దీక్ష తో పనిచేస్తూ ఆ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలను పొందారని పేర్కొన్నారు .కొమరోలు పోలీస్ స్టేషన్ ను ఆధునికరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు పట్టణంలో వీధి వీధిన సీసీ కెమెరాను ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషి చేస్తున్నడటం అభినందనీయమని అన్నారు. ఎంఈఓ వెంకటరత్నం మాట్లాడుతూ వెంకటేశ్వర్లు నాయక్ మండలంలో శాంతిభద్రత పరిరక్షణకు కొత్త వాహనాన్ని సమకూర్చుకోవడం, చిన్న ,పెద్ద , ధనిక, పేద అధికారులు, సామాన్యులు అనే తేడా లేకుండా అందరితో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ ఉండటం ఆయన విశాల హృదయానికి నిదర్శనం అని పేర్కొన్నారు పోలీస్ స్టేషన్కు వచ్చి తనను సన్మానించిన ఎంఈఓ వెంకటరత్నంకు, అల్లినగరం హెడ్మాస్టర్ దాసరి గురుస్వామికి ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

# పొదిలిలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు






**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

పొదిలిలో శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా రాంబాబు పొదిలి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్న రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారు అనంతరం జగన్ జిందాబాద్, జై జగన్ అంటూ వైయస్సార్ నాయకులు కార్యకర్తల నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి అలాగే జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కోవెలకుంట్ల నరసింహ రావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఉడుముల పిచ్చిరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, ఎస్ గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జననేత జగనన్న జన్మదినం..ఊరూ వాడ పండుగ దినం

**గిద్దలూరు నియోజక వర్గంలో ఘనంగా కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు**

**జగనన్న నిండు నూరేళ్లు చల్లంగా ఉండాలని ఆకాంక్షించి.. ఆశీర్వదించిన గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, ప్రజానీకం**

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 21**

పేదోడి ప్రతి గుండెని సంక్షేమ పథకాలతో తాకి.. ఏపీని అభివృద్ధి పథాన నడిపిన జననేత జగనన్న జన్మదిన వేడుకలు గిద్దలూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జననేత జగనన్న జన్మదినం ఊరూ వాడ పండుగ దినమయింది. భారీగా కేక్ లు కట్ చేసి హ్యాపీ బర్త్ డే జగనన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారని గిద్దలూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్గ్ కె నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. జగనన్న నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి శ్రేణులు ఆకాంక్షించి ఆశీర్వదించారన్నారు. నవరత్న పథకాలతో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో చరిత్ర సృష్టించిన జననేత వైఎస్ జగన్ అన్నారు. 2019-2024 మధ్య కాలంలో జరిగిన జగన్ పాలనలో విప్లవాత్మక మార్పులకు వేదిక అయి, సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందని గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు జగన్ మొదటి నుంచీ ప్రజలతోనే



మమేకమయ్యారన్నారుఆయన పాదయాత్ర చేస్తే పల్లె,పట్టణం అనే తేడా లేకుండా కాలు కదిపాయని ఆయన గుర్తు చేశారు .దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అక్క చెల్లెమ్మలకు వివిధ సంక్షేమ ,అభివృద్ధి పథకాల ద్వారా రూ 2,83,866 కోట్ల నిధులను అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ,1.34 లక్షల శాశ్వత ఉద్యోగాల నియామకాలను చేపట్టారన్నారు. 2.60 లక్షలమంది వాలంటీర్లను నియమించారన్నారు. ఆర్ టి సి ని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు ,కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ లో 60 వేలకు పైగా ఉద్యోగాల. నియామకాలును చేపట్టారన్నారు.రూ 25 లక్షల వ్యయం వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అభివృద్ధి చేశారన్నారు.13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచి పాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. నాడు నేడు తో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మార్చారన్నారు. విద్యార్థులకు ట్యాబ్లు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాదీవెన,వసతి దీవెన తదితర పథకాలతో విద్యారంగంలో విప్లవం సృష్టించారన్నారు 17 మెడికల్ కళాశాలలు,4 పోర్టులు,10 షిప్పింగ్ హార్బర్లను తెచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా అర్హతే ఆధారంగా పెన్షన్లు,పక్కా గృహాలు తదితర ప్రభుత్వ పథకాలను అందించిన సంక్షేమ సారధి జగన్ అని కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.

# పొదిలిలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

పొదిలిలో శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా రాంబాబు పొదిలి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్న రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారు అనంతరం జగన్ జిందాబాద్, జై జగన్ అంటూ వైయస్సార్ నాయకులు కార్యకర్తల నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి అలాగే జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కోవెలకుంట్ల నరసింహ రావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఉడుముల పిచ్చిరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, ఎస్ గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పొదిలిలో ఉడుముల ఆధ్వర్యంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి పొదిలిలోని మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి స్వగృహంలో జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగన్ బర్త్డే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణ, కొనకనమిట్ల మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, విద్యార్థి విభాగపు జిల్లా కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి, గోరే వెంకటేశ్వర్లు రెడ్డి, ఉడుముల నరేంద్ర రెడ్డి, ఏలూరి శేషి రెడ్డి, ఎస్ మహేష్ రెడ్డి, పి సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ర ట్రాక్టర్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం...

**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21**

కట్టెల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వలేటివారిపాలెం ప్రధాన సెంటర్ లో లింగసముద్రం వెళ్లే రోడ్డుపై శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బోల్తా పడింది. డాక్టర్ బోల్తా పడిన సమయంలో అక్కడ ఎలాంటి వాహనాలు, ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు చెబుతున్నారు. లింగసముద్రం వైపు నుంచి వలేటివారిపాలెం వస్తున్న టాక్టర్ అక్కడ రోడ్డుపై ఉన్న గుంతలోకి దిగడంతో టాక్టర్ ఒక్కసారిగా ఒరిగిపోయింది. దీంతో ట్రాక్టర్లో ఉన్న కట్టెలన్నీ రోడ్డు మీదకు వచ్చాయి. దీంతో లింగ సముద్రం వైపు వెళ్ళే వాహనాలు కొంత సేపు ఆగి పోయాయి. దీంతో కొంత సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ట్రాక్టర్ బోల్తా పడటానికి గల ప్రధాన కారణం రోడ్డుపై ఉన్న గుంతలేనని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కనీసం రోడ్డుపై మట్టి పోసి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.





# ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు









**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా ఈ సందర్భంగా గంగసాని లక్ష్మి చేతుల మీదగా కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా, యూత్ నాయకులు షైక్ గయాజ్, ఎస్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,బొట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఎంపీటీసీ షైక్ అబ్దుల్,సర్పంచ్ మోరబోయిన రాధాకృష్ణ,ఎంపీటీసీ పిరికిటి వెంకటనారాయణ, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, తుపాకుల అంజి రెడ్డి , ఇర్రి వినోద్ రెడ్డి, సిహెచ్. రమణయ్య, వేముల గురుస్వామి, కోడూరు రామసుబ్బారెడ్డి,మితికాల బాలకృష్ణ, బారా షరీఫ్,ఈనాడు హాజీ, రసూల్ ఖాన్, కోటపాటి మాలకొండయ్య, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, కేతు రమణారెడ్డి, గోవిందు కొండారెడ్డి,చెనికల వెంగళరావు,ఉపసర్పంచ్ ఇల్లూరి కొండమ్మ, మహిళా నాయకురాలు గయకవాడ సుహాసిని,పోలు మల్లికార్జున రెడ్డి,ఉడుమల ఆదినారాయణ రెడ్డి, బి వి రెడ్డి, రాగిపిండి సత్యంరెడ్డి, సైకం నారాయణ రెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, అంద్రా చిన్న, బెజవాడ సురేష్,మూలేపల్లి బాల సిద్దయ్య, వి.రంగారెడ్డి,గడ్డం వెంకట నారాయణ రెడ్డి , వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 21**

మంత్రి అలగాని సత్యప్రసాద్ , ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సలహామేరకు శనివారం నెల్లూరు లోని జిల్లా కలెక్టర్ ఆనందం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని కందుకూరు అభివృద్ధి మండలి శివరాం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు కందుకూరు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంక్ పెట్టవద్దు అని కలెక్టర్ ను కోరారు. రాళ్లపాడు ప్రాజెక్ట్ లో వాటర్ లిఫ్టింగ్ కోసం జెట్ పంప్ మోటార్స్ 50 హార్స్ పవర్ పెట్టమని కోరారు. చుక్కల భూములకు 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమాన్యం హక్కులు కల్పించాలని కోరారు. ప్రకాశం కాలనీ అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కందుకూరు అది ఆంధ్ర కాలనీ ఎస్సి కార్పొరేషన్ భూముల కు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని ఆయనకు వివరించి విన్నవించగా స్పందించిన కలెక్టర్ అప్పటికప్పుడు సంభంధిత అధికారులతో మాట్లా డి సమస్యల పరిష్కారానికి చాలా సమయాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి మండలి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు













**పెద్ద దోర్నాల, పెన్ పవర్ డిసెంబర్ 21**

పట్టణంలోని స్థానిక నటరాజ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంచ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారుఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంకేమం, అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి కలకాలం వర్ధిల్లాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గత ఇదేండ్ల కాలంలో ఎంతోమందికి సంక్షేమకార్యక్రమలు అందించి ప్రజా హృదయాల్లో స్థానం పొందారని , అట్లే అమ్మవడి , రైతు భరోసా లాంటి ఎన్నోకార్యక్రంమాలను ప్రవేశపెట్టిన ఘనత జగనన్నదే నన్నారు, అనంతరం జగన్ జిందాబాద్ జై జగన్ అంటూ వైఎస్ఆర్ పార్టీ నినాదాలు చేశారు అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ ప్రాథమిక డాక్టర్ కందుల శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయ కులు రోగులకు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ మాజీ సర్పంచి లింగారెడ్డి .చంద్రకాంత్ నాయక్. అల్లు రాంభూపాల్ రెడ్డి. వి. కాశిరెడ్డి. డి. కృష్ణారెడ్డి .ఒంటేరు నాగేశ్వ రరావు. వి వెంకటేశ్వర్ రెడ్డి. ఎం రమణయ్య .గుండారెడ్డి రమణారెడ్డి. ఎం వెంకటేశ్వర్లు. వై మల్లారెడ్డి. దూదేకుల కాసిం వలి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు







**పెన్‌పవర్, కంభం డిసెంబర్ 21**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కంభం లో ఘనంగా నిర్వహించారు .అల్లపురెడ్డి రఘునాథరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. జగన్ బర్త్ డే సందర్భంగా పిల్లలు పెద్దలు అంతా కేక్ కట్ చేసి తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు అందించారు. జగనన్న అభిమానులు శ్రేయోభిలాషులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు .అనంతరం వైసిపి నాయకులు అభిమాని అల్లపురెడ్డి రఘునాథరెడ్డి కుమారుడు తన్విక్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గొంగటి చెన్నారెడ్డి శీలం రామ సత్యనారాయణ రెడ్డి చేగిరెడ్డి పోతిరెడ్డి కర్ణ రాకేష్ రెడ్డి పాపా రమణారెడ్డి శివరాం రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 21**

డి 3 సెక్షన్ పరిధిలో ఏపీ ట్రాన్స్ కో వారి 132 కె వి ఒంగోలు - ఇంకొల్లు ఓవర్ హెడ్ లైన్ తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ కే. పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఉదయం 7 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు కర్నూలు రోడ్డు, ఎన్ జి ఓ కాలని,చంద్రయ్య నగర్,పాల బజార్, జయప్రకాష్ కాలని, నాగేంద్ర నగర్ , వేంకటేశ్వర కాలనీ, వుడ్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగా రావు తెలియజేసినారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలెనని కోరారు.

# బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆదేశాలు



**కాకినాడ, డిసెంబర్ 21, పెన్ పవర్:** కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతి ఆపొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ లేఖ రాసింది. అందులో భాగంగానే "సీజ్ ది షిప్"తో ప్రాచుర్యం పొందిన స్టెల్లా షిప్‌ను పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతయ్యే బియ్యం, నూకల విషయంలో అధికారులు తనిఖీల పేరుతో ఇక్కట్లు కలిగించొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఒకవేళ బియ్యం ఎగుమతులను అడ్డుకుంటే, అది కేంద్ర ప్రభుత్వానికి, విదేశీ ప్రభుత్వాలకు మధ్య జరిగిన ఒప్పందాలను ఉల్లంఘించడం అవుతుందని స్పష్టం చేసింది.ఆఫ్రికా దేశాల్లో ఆకలి నివారణ, అక్కడి ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఇండియా-ఆఫ్రికా మధ్య కుదిరిన గవర్నమెంట్ టూ గవర్నమెంట్ (జీటూజీ) ఒప్పందంలో భాగంగానే ఎగుమతి చేస్తున్నామని, తనిఖీల పేరుతో ఆటంకం పరచవద్దని సూచించింది. జీటూజీ ఒప్పందంలో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు బియ్యం, నూక ఎగుమతి అవుతోంది. ఇందులో రేషన్ బియ్యం ఉందనే అనుమానంతో ఎగుమతిని అడ్డుకుంటున్నారు. అది సరికాదని ఎన్‌సీఈఎల్ తన లేఖలో వివరించింది.ఎగుమతులకు ఆటంకం కలిగిస్తే అది ఇండియాతో కుదిరిన జీటూజీ ఒప్పందం ఉల్లంఘన అవుతోందని, అంతర్జాతీయంగా సమస్యలు వచ్చిపడతాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బియ్యం ఎగుమతులను అడ్డుకోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ విషయమై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరచూ ఎన్‌సీఈఎల్‌కు మెయిల్స్, ఫోన్లు చేస్తూ.. ఎగుమతులను నిలిపివేయడంపై ప్రశ్నిస్తోందని ఎన్‌సీఈఎల్ లేఖలో వివరించింది.రాష్ట్రంలోని రైతులు వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రైస్ మిల్లులకు పంపిస్తుందని, అందులో ఆడించిన రైస్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి రాష్ట్ర ప్రభుత్వం పంపుతుంది. అయితే ఎఫ్‌సిఐకి పంపే బియ్యంలో కొంత వరకు తిరస్కరణకు గురవుతోంది. ఆ బియ్యాన్ని మిల్లులు నూకగా ఆడించి వాటిని బహిరంగ మార్కెట్లలో విక్రయిస్తారు. ఆ బియ్యం నూకలనే కేంద్ర ప్రభుత్వం తరపున ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని లేఖలో పేర్కొంది.నూకల్లో రేషన్ బియ్యం ఆనవాళ్లు 0.01 శాతం నుంచి 0.1 శాతం వరకు ఉంటాయని, అది సహజమేనని ఎన్‌సీఈఎల్ పేర్కొంది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నాయన్న కారణంతో.. పోర్టు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టు ద్వారా కేంద్రం తరపున తాము ఎగుమతి చేస్తోన్న నూక బియ్యంలో.. రేషన్ బియ్యం ఆనవాళ్ల పేరుతో నమూనాలు సేకరించి బియ్యాన్ని సీజ్ చేస్తున్నారని ఎన్‌సీఈఎల్ అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో స్టెల్లా షిప్‌ను కూడా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజుల్లో ఆ షిప్ కాకినాడ యంకరేజ్ పోర్టు నుంచి బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాకినాడ పోర్టులో బియ్యం షిప్‌లో లోడ్ చేసేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించదింది. బియ్యం ఎగుమతి చేసేందుకు అన్ని అనుమతులు ఉండటంతో.. ఈ నిర్ణయం తీసుకుంది.ఈఏడాది సెప్టెంబర్‌లో బియ్యం ఎగుమతులపై నిషేధాన్నికేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. బియ్యం ఎగుమతులను అనుమతించింది. తక్షణమే అమల్లోకి వచ్చేలా టన్నుకు కనీస ఎగుమతి ధర.. లేదా ఎంఈపీగా 490 డాలర్లని విధించింది. ఎంఈపీ అనేది ఒక ఉత్పత్తిని విదేశీ కొనుగోలుదారులకు విక్రయించడానికి ఉద్దేశించిన నిర్ణీత కనీస ధర. అంటే, ఈ ధర కన్నా తక్కువ ధరకు ఎగుమతి చేయడానికి వీలు లేదు. అతి తక్కువ ధరలకే భారీగా ఎగుమతులు చేయడాన్ని నిరోధించడానికి ఎంఈపీలను నిర్ణయిస్తారు

# బెజవాడలో చావు కష్టాలు...

**విజయవాడ, డిసెంబర్ 21, పెన్ పవర్:** జయవాడలో ఎవరైనా మరణిస్తే వారి బంధువులకు కూడా చచ్చేంత కష్టాలు తప్పడం లేదు. మరణించిన వారి కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత ఆలయాల్లో నిద్రించడం కూడా కష్టమైపోతోంది. దేవాదాయ శాఖ తీరుతో కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత ఆలయాల్లో నిద్రించే ఆనవాయితీని పాటించడం కూడా సవాలుగా మారుతోంది.ఒకరి ఇంట్లో చావు.. మరొకరికి పండగ అంటే నమ్మగలమా.. కానీ.. నమ్మి తీరాలి తప్పదు. సాధారణంగా హిందూ సాంప్రదాయాలను అనుసరించి జీవించేవారి ఇళ్ళలో ఎవరైనా మరణిస్తే హిందూ పురాణాలను అనుసరించి నిర్వహిస్తున్న శ్రాద్ధకర్మల్లో దేవాయాల ప్రాంగణంలో నిద్రించడం కూడా ఒక భాగం. అలా నిద్రిస్తే మరణించిన వారి ఆత్మలు స్వర్గానికి చేరుకుంటాయని విశ్వసిస్తారు. ప్రస్తుతం విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణిస్తే వారివారి బంధువులు ప్రకాశం బ్యారేజీ ఆవల వైపున ఉన్న ఒక దేవాలయ ప్రాంగణంలో నిద్రించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. ఈ ఆసక్తి అ ఆలయ ప్రాంగణంలోని సత్రాల నిర్వాహకులకు కాసులు కురిపిస్తుంది. కొంతమంది ఒంటరిగా వెళ్లలేక నిద్రించేందుకు ఇద్దరిముగ్గురుని కలుపుకుని వెళుతుంటారు. అక్కడ స్టార్ హోటళ్ళలో సైతం లేని రుసుములతో ..నిర్వాహకులు హిందూ మత విశ్వాసాలను ఆచరిస్తున్న వారి నుంచి వేల రూపాయలు దండుకుంటున్నారు.విజయవాడలో ఎవరైనా మరణిస్తే కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత రక్తసంబంధీకులు ఆలయాల్లో నిద్రించడం పెద్ద సమస్యగా మారింది. విజయవాడ నగరంలో ఎవరైనా మరణిస్తే పెద్ద కర్మ పూర్తైన తర్వాత వారి బంధువులు కృష్ణానదిని దాటి గుంటూరు జిల్లాలో కృష్ణానది ఒడ్డున సీతానగరంలో ఉండే శివాలయంలో నిద్రించడం ఆనవాయితీగా వస్తోంది. 11వ రోజు కర్మకాండలు పూర్తైన తర్వాత ఏరు దాటి ఆలయంలో నిద్రచేసే ఆచారం విజయవాడ వాసులకు

ఎప్పటి నుంచో ఆచారంగా వస్తోంది.ఇంద్రకీలాద్రికి అభిముఖంగా కృష్ణానదికి గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు ఉన్న కొండపై ఉన్న అభయాంజనేయస్వామి, రాజరాజేశ్వరి ఆలయం, శివాలయాల్లో నిద్రచేసి ఉదయాన్నే నదీ స్నానం చేసి ఇళ్లకు తిరిగి వస్తారు. కొన్నేళ్ల క్రితం వరకు ఈ ఆచారం పాటించడంలో నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కాదు. ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టు పక్కల నిద్ర చేసి ఉదయాన్నే నదిలో స్నానాలు చేసి దైవ దర్శనాలు చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లేవారు.రాష్ట్ర విభజన తర్వాత తాడేపల్లిలో ఉన్నఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఫర్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించింది. అక్కడ ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయాల్లో నిద్రలు చేసే ఆచారాలను పూర్తిగా విస్మరించారు. దీంతో భక్తుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.సీతానగరంలో ఉన్న ఆలయ ప్రాంగణంలో ప్రజలు నిద్ర చేయడానికి అరకొరగా ఏర్పాట్లు ఉండటంతో విజయవాడతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వందలాది మంది ఈ ఆలయాల్లో రాత్రి పూట బస చేయడానికి వస్తుంటారు. సరైన సదుపాయాలు లేకపోవడంతో భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. దీనికి తోడు ఆలయ సిబ్బంది, దళారులు అందిన కాడికి వచ్చిన వారిని దోచుకుంటున్నారు.సీతానగరంలో రాత్రి నిద్రకు వెళ్లే వారిని ప్రైవేట్ వ్యాపారులు దోచుకుంటున్నారు. కుటుంబాలతో వచ్చే వారికి గదులు అద్దెకు ఇచ్చి

వేలకు వేలు వసూలు చేస్తున్నారు. మహిళలు, వృద్ధులతో వచ్చే వారు ప్రైవేట్ గదులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆలయ ప్రాంగణంలో ప్రజల కోసం దేవాదాయ శాఖ ఎలాంటి ఏర్పాట్లు చేయక పోవడంతో అడిగినంత చెల్లించాల్సి వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి.హిందూ మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న సమస్య విషయంలో ఫిర్యాదులు వస్తున్నా దేవాదాయ శాఖ మాత్రం స్పందించడం లేదు. ఆలయంలో నిద్రించడానికి వచ్చే వారికి కనీస సదుపాయాలు కూడా కల్పించడంలో విఫలమవుతోంది.సీతానగరం ప్రాంతంలో కృష్ణా నది ఒడ్డున ఉన్న ఘాట్లలో కూడా గతంలో భక్తులు నిద్రలు చేసేవారు.కొన్నేళ్లుగా రాత్రి సమయంలో అసాంఘిక శక్తులు తిష్ట వేయడంతో భక్తులు ఆలయాల్లోనే నిద్రిస్తున్నారు. ఆలయాల్లో నిద్ర చేయడానికి తగిన సదుపాయాలు లేకపోవడం, దళారుల నిలువు దోపిడీ సంగతి తెలిసినా దేవాదాయ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టక పోవడం విమర్శలకు దారి తీస్తోంది.

# పేర్ని నాని కేసులో కదలిక

**విజయవాడ, డిసెంబర్ 21, పెన్ పవర్:** మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం ఘటనలో.. పోలీసు, పౌరసరఫరాలశాఖల్లో కొంత కదలిక వచ్చింది. గోదాము నిర్వాహకులైన మాజీమంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన వ్యక్తులు విదేశాలకు పారిపోకుండా.. పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. అసలు వాస్తవంగా గోడౌన్‌లో మాయమైన బియ్యమెంతో తేల్చే ప్రక్రియను పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రారంభించారు. కేసులో నిందితులు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా ఆ పిటిషన్ విచారణకు వచ్చి 19వ తేదీకి వాయిదా పడింది. వైసీపీకు చెందిన మాజీమంత్రి కుటుంబ సభ్యులపై కేసు విషయంలో ఇంత జరుగుతున్నా.. కూటమి నేతల మౌనం విస్తుగొలిపేలా ఉంది. ఈ విషయంలో కొందరు మంత్రులు, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధులకు నిజంగా సత్కారం చేయాల్సిందేననే విమర్శలు అధికార పార్టీల కార్యకర్తల్లో కొనసాగుతున్నాయి.మాయమైన బియ్యానికి సంబంధించి జరిమానాతో కలిపి డబ్బు కట్టమని అధికారులు నోటీసు ఇవ్వడంతో.. పేర్ని నాని కుటుంబసభ్యులు తొలి విడతగా ఈ నెల 13న రూ.కోటి మొత్తానికి మూడు డీడీలు సమర్పించారు. సోమవారం మరో రూ.70 లక్షలకు డీడీలు ఇచ్చారు. మొత్తంగా రెండు విడతల్లో రూ.1.70 కోట్ల డీడీలు అధికారులకు అందించారు. అంటే జరిమానాతో కలిపి సొమ్ము చెల్లించామని చెప్పి కేసు నుంచి తేలిగ్గా బయటపడే అవకాశాన్ని అధికారులే కల్పించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బెయిల్ తెచ్చుకుని బయటపడేందుకు శక్తిమేర సహకారం అందిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారుల ఉదాసీన వైఖరే దీనంతటికీ కారణమంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వ్యక్తి కుటుంబానికి సంబంధించిన గోడౌన్ వ్యవహారం కావడం, కృష్ణా జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ఆయనకే అనుకూలమనే సంకేతాలు ఉండడంతో.. జిల్లాస్థాయి అధికారులు తమకెందుకొచ్చిన గొడవని ఎవరికి వారే కేసు తీవ్రత తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.టీడీపీ,జనసేన నేతలపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడే పేర్ని నాని కుటుంబానికి సంబంధించిన గోడౌన్‌లో 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమైనా.. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆ ఛాయలకే పోలేదు. పర్యటనలకు వెళ్తే చాలు, సూపర్‌బజార్లు, రైస్ మిల్లులు, పోర్టుల్లో గోదాములను తనిఖీలకు



ఉపక్రమించే ఆయన.. ఈ గోడౌన్ జోలికి వెళ్లకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతుంది. ప్రెస్‌మీట్లు పెట్టి వైసీపీ నేతలపై విమర్శలు చేసే హోంమంత్రి అనిత.. పేదల బియ్యాన్ని మాయం చేసినందుకు అదే వైసీపీకి చెందిన పేర్ని నాని కుటుంబ సభ్యులపై కేసు నమోదైనా, ఇప్పటికీ అరెస్టు చేయకపోయినా .. నోరు మెదపక పోవడానికి కారణమేంటని కూటమి కార్యకర్తలు ప్రశ్నలు సంధిస్తున్నారు.తమ గోదాములో బియ్యం మాయమయ్యాయని పేర్ని నాని కుటుంబ సభ్యులు లేఖ ఇచ్చి 20 రోజులు అవుతున్నా.. వాస్తవంగా మాయమైన బియ్యం పరిమాణం ఎంతనేది ఇప్పటికి స్పష్టమైన లెక్కలు లేవు. తాజాగా సోమవారం అధికారులు గోదాము వద్దకు చేరుకోగా.. సంస్థ సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో న్యాయవాది సమక్షంలో పంచనామా చేసి.. తాళాలు పగలగొట్టి లోనికి వెళ్లారు. బియ్యం నిల్వల వివరాలు సేకరిస్తున్నారు. అక్కడున్న వేబ్రిడ్జి పనిచేయడం లేదంటూ.. బియ్యాన్ని మరోచోట తూకం పెట్టించి తరలించే ప్రక్రియ ప్రారంభించారు.మాయమైన బియ్యం లెక్కలు.. అంచనాకంటే ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. తూకంలో తేడా కారణంగా తొలుత 3,200 బస్తాల బియ్యం తగ్గాయని తొలుత పేర్ని కుటుంబ సభ్యులు అధికారులకు లేఖ రాశారు. అధికారులు అక్కడకు వెళ్లి ఖాతా పుస్తకాలు పరిశీలించగా.. 3,708 బస్తాలు తగ్గాయని ప్రాథమికంగా అంచనా వేశారు. బియ్యాన్ని తరలించే సందర్భంగా పరిశీలించగా.. ఇప్పటికే చెప్పిన పరిమాణం కంటే మరింత భారీగా మాయమైనట్లు బయటపడుతోంది. అసలు గోదాము నుంచి రేషన్ బియ్యం ఎప్పుడు మాయమయ్యాయనే వివరాలు ఇప్పటికీ తేల్చలేదు.చౌక బియ్యం మాయమైన వ్యవహారంలో ఈ నెల 10న గోదాము యజమాని పేర్ని జయసుధ, మేనేజర్ మానస్ తేజపై పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. దీనిపై 13న జయసుధ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారానికి వాయిదా వేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పీపీని నియమించాల్సి ఉందని న్యాయవాదులు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన ఏపీపీనే ఇప్పటికీ కొనసాగించడం గమనార్హం. ఈ కేసులో ప్రధాన నిందితురాలు జయసుధ విదేశాలకు వెళ్లకుండా లుక్ ఔట్ నోటీసులు జారీ చేసినట్లు ఎస్పీ గంగాధరరావు పేర్కొన్నారు.బియ్యం మాయమైన ఘటనలో కేసు నమోదైన నాటి నుంచి పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లారు. జిల్లా వైసీపీ అధ్యక్షునిగా ఉన్న నాని, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆయన తనయుడు కిట్టు పార్టీ కలెక్టరేట్ వద్ద చేపట్టిన పోరుబాట కార్యక్రమంలోనూ కనిపించలేదు. మాయమైన బియ్యానికి జరిమానాగా రూ. 1.70 కోట్లు చెల్లించిన నేపథ్యంలో.. తాజాగా నాని సోమవారం మధ్యాహ్నం తన నివాసంలో ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారింది. పెనాల్టీ కొట్టేయడంతో ఇక కేసు నుంచి బయట పడవచ్చన్న ధీమాతోనే ఆయన బయటకు వచ్చారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## భీమిలీలో నేతల సిగపట్లు

**విశాఖపట్టణం, డిసెంబర్ 21, పెన్ పవర్:** వైసీపీని వలసలు వేధిస్తున్నాయి. మొన్నటి వరకు పార్టీకి బలంగా ఉన్న నేతలు కూడా చెట్టుకొకరు, పుట్టకొకరు ఐపోతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పుడు వర్గపోరు కూడా తోడైంది. ఇది చాలదన్నట్టు ఖాళీ అయిన నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ పోస్ట్ కోసం ఆశావహులు కన్నేస్తున్నారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రాజీనామాతో ఖాళీ అయిన భీమిలిపై ఇప్పుడు ఇద్దరు నేతల కన్ను పడింది.వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఇంతవరకు ఫలానా నియోజకవర్గం ఫిక్స్ అంటూ ఏమీ లేదు. దీంతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. నియోజకవర్గం వెతుక్కోవాల్సిన దుస్థితి వస్తోంది. 2014-అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో గాజువాక నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో ఆయనకు ఇప్పుడు ఏ నియోజకర్గంలో యాక్టివ్‌గా ఉండాలో తోచడం లేదు. పొలిటికల్ చౌరస్తాలో నిలబడి దిక్కులు చేస్తున్నారు. ఇంతలో ఆయనకు ఊహించని లక్కీ చాన్స్ ఎదురైంది. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీ నుంచి వెళ్లిపోవడంతో భీమిలి వైసీపీ సీటు ఖాళీ అయ్యింది.. దీంతో అమర్‌నాథ్ కన్ను భీమిలీపై పడిందని వైసీపీ వర్గాల ఇన్నర్ టాక్. అంతేకాదు భీమిలి ప్రజలతో టచ్‌లోకి వెళ్లడం, జిల్లా రాజకీయాలను ఫుల్‌గా స్టడీ చేయడం కూడా మొదలుపెట్టారంట అమర్‌నాథ్..గుడివాడ అమర్‌నాథ్ కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. భీమిలీలో కాపుల ఓటు బ్యాంక్‌కు కొదవే లేదు. ఇది తనకు బాగా కలిసొస్తుందని అమర్‌నాథ్ లెక్కలు వేసుకుంటున్నారు. పార్టీలను పక్కన పెడితే.. భీమిలి నుంచి కొంతకాలంగా కాపు లీడర్లే గెలుస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు కావచ్చు.. అంతకుముందు ఎమ్మెల్యేగా గెలిచిన అవంతి శ్రీనివాస్, అంతకుముందు కర్రి సీతారామ్.. ఇలా చెప్పుకుంటే పోతే.. కాపుల నాయకుల పేర్లే కనిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం, క్షత్రియుల ప్రాబల్యం ఉన్నప్పటికీ కాపులనే ఫాలో అవుతారని పొలిటీషియన్స్ లెక్క. దీనిని పసిగట్టిన అమర్‌నాథ్.. భీమిలి సీటుపై కర్చీఫ్ వేసుకోవాలని చూస్తున్నారట..అంతేగాక భీమిలి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు తన తాత అప్పన్న, తండ్రి గుర్నాథరావు ప్రాతినిధ్యం వహించిన సింహాచలం, మధురవాడ ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. ఇది కూడా తనకు ప్లస్ పాయింట్ అవుతుందనే ఈక్వేషన్స్‌తో అమర్‌నాథ్ భీమిలి వైపు వెళ్తున్నారని లోకల్ టాక్.. అంతేకాదు ఆ టికెట్ దక్కితే తన పొలిటికల్ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదనే భావనలో ఆయన ఉన్నారనే తెలుస్తోంది.ఐతే భీమిలి భీముడిని తానే అంటూ ఊహల్లో విహరిస్తున్న అమర్‌నాథ్‌కు పిడుగులాంటి వార్త చెవిన పడిందట. అదే భీమిలి స్థానంపై పొరుగు జిల్లా నేత కూడా కన్నేశారనేది.. ఆయన వస్తే తన సీటుకు ఎసరు వస్తుందని అమర్‌నాథ్ డైలామాలో పడిపోయారని విశాఖ లోకల్ పాలిటిక్స్‌లో వినిపిస్తున్న గాసిప్. విజయనగరం జిల్లాకు చెందిన మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను భీమిలి సీటుపై గురిపెట్టారట. ఈయన మరెవరోకాదు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు స్వయాన మేనల్లుడు. బొత్సకు రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూనే, జిల్లా రాజకీయాల్ని శాసిస్తుంటారని పేరుంది. వైసీపీ అధినేత జగన్‌కు కూడా కాస్త సన్నిహితంగా కనిపిస్తారు. ఇక ఈ విషయం తెలిసినప్పటి నుంచి అమర్‌నాథ్‌కు కంటిమీద కునుకు ఉండడం లేదట.విజయనగరం జిల్లాకు చెందిన చిన్న శ్రీను, విశాఖకు ఎందుకు వస్తున్నారనే అనుమానాలు కూడా లేకపోలేదు. అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహించాలని చిన్న శ్రీనుకు ఎప్పటి నుంచో కోరిక ఉంది. టికెట్ వచ్చినట్టే వచ్చి చేజారిపోతుంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో చాన్స్ మిస్ చేసుకోవద్దనే ఆలోచనలో ఉన్నారట చిన్న శ్రీను. విజయగనరం జిల్లాలో ఇప్పటికే బొత్స కుటుంబీకులు చాలా స్థానాల్ని గుప్పిట్లో పెట్టుకున్నారు. ఎక్కడా ఖాళీ లేక చిన్న శ్రీను చూపు భీమిలిపై పడిందని టాక్ నడుస్తోంది.క్యాస్ట్ ఈక్వేషన్స్‌పై గుడివాడ అమర్ ఆశలు పెట్టుకున్నట్లే.. చిన్న శ్రీను కూడా సేమ్ లెక్కలు వేసుకున్నారు. పైగా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో చిన్న శ్రీను బంధుగణం ఉంది. దీంతో భీమిలి బెటర్ ఆప్షన్‌గా ఫీలవుతున్నారట చిన్న శ్రీను.మొత్తానికి అవంతి శ్రీనివాస్ వదిలి వెళ్లిన భీమిలి స్థానాన్ని ఎవరికి కేటాయించాలని వైసీపీ అధినేత జగన్ డైలామాలో ఉన్నారని పార్టీలో ఇన్నర్ టాక్. గుడివాడ అమర్, చిన్నశ్రీను ఇద్దరూ మాజీ సీఎం జగన్‌కు చాలా క్లోజ్‌గా ఉంటారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిని వద్దన్నా.. అసంతృప్త స్వరాలు వినిపించేలా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో హైకమాండ్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్నది ఉత్కంఠగా మారింది.

## జగన్ బ్రేచేవాడెవడురా,...



**కడప, డిసెంబర్ 21, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ వేడిగానే ఉంటాయి. అధికారంలోకి వచ్చేందుకు రాజకీయపార్టీలు ప్రయత్నిస్తుంటాయి. అయితే వైసీపీ అధినేత జగన్ చేస్తున్నప్రయత్నాలు మాత్రం పెద్దగా సక్సెస్ కావడం లేదు. ఎందుకంటే ఆయన ఆలోచన మారకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో? దాన్ని కోల్పోయిన తర్వాత కూడా ఆయన అలాగే వ్యవహరిస్తున్నారు. తన సంక్షేమ పథకాలు తనకు మరోసారి అధికారాన్ని తెచ్చి పెడతాయని నమ్ముతున్నారు. అదే నమ్మకాన్ని నేతల్లో డంప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్పించి తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలను పునరాలోచిస్తామని ఒక్క మాట కూడా చెప్పకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.. వైఎస్ జగన్ బెంగళూరులో ఉంటూ అప్పుడప్పుడు తాడేపల్లికి వచ్చిజిల్లా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ నేతలకు తన మనసులో మాటను చెబుతున్నారు. చంద్రబాబు చేస్తున్న తప్పిదాలు తమకు వరాలుగా మారతాయని అంటున్నారేకానీ, గత ప్రభుత్వంలో తాము ఏం తప్పులు చేసిందీ? ఆ తప్పులు మరోసారి పునరావృతం కానివ్వమన్న హామీని మాత్రం జగన్ నేతలకు ఇవ్వలేకపోతున్నారు. సంక్షేమ పథకాల విషయాలు సరే. ఇక మద్యం వంటి కీలకమైన అంశాలపై తన విధానాన్ని పునస్సమీక్షించుకుంటానని చెప్పడం లేదు. పైగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీలో లోపాలను ఎత్తి చూపుతున్నారు. అంటే తాను అమలు చేసిన విధానమే సరైనదని జగన్ ఇప్పటికీ భావిస్తున్నట్లే కనపడుతుంది.నెలకు పదివేలు అభివృద్ధి విషయంలో... సీనియర్ నేతలు కూడా గత ఎన్నికలలో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు కావడానికి మద్యంపాలసీ కారణమని చెబుతున్నా జగన్ చెవికి ఎక్కినట్లు కన్పించడం లేదు. తాను ఉన్నానని, విన్నానని నాడు అన్న జగన్ ఇప్పుడు వినకుండా తన పంథాయే సరైనదన్న నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కేవలం మద్యం ఒక్కటే కాదు మూడు రాజధానుల అంశంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులు, అభివృద్ధికి సంబంధించిన అజెండా లేకపోవడం వంటివి గత ఎన్నికల్లో జగన్ ఓటమికి ముఖ్యకారణాలుగా చెబుతున్నారు. కరోనా సమయంలో కొంత పేదలకు, ప్రజలకు అండగా నిలిచారన్న పేరున్నప్పటికీ మిగిలిన విషయాల్లో మాత్రం జగన్ కు మైనస్ మార్కులే పడుతున్నాయి. అదే సమయంలో పోలవరం విషయంలోనూ జగన్ ప్రభుత్వం నాడు చూపిన అలక్ష్యం ప్రజల్లో ఆయన నాయకత్వం పట్ల నమ్మకం లేకుండా పోయింది. దీంతో పాటు ఒక సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం కూడా జగన్ కు రాజకీయ ఇబ్బందులు తలెత్తాయి. అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా ప్రభుత్వం హామీలు అమలు చేయకపోయినా అధికారపార్టీ అభివృద్ధిపై చేస్తున్న హడావిడి కొంత వారికే ప్లస్ అయ్యేటట్లు ఉంది. అందుకే జగన్ వెంట నడిచేందుకు కూడా నేతల నుంచి క్యాడర్ కూడా సిద్ధంగా లేరనట్లే కనిపిస్తుంది. వచ్చే నెల మూడవ వారం నుంచి జగన్ చేపడుతున్న జిల్లాల పర్యటనలో ఫ్యాన్ పార్టీ క్యాడర్ మాత్రం ఒకింత దూరంగానే ఉంటారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఆరు నెలలకే తమను రోడ్ల మీదకు రావాలని పిలుపునివ్వడం కూడా సరికాదన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.

# కళ తప్పిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ.. ఇద్దరు ఆటగాళ్లదే ఆధిపత్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంటే ప్రతిసారి క్రేజ్ నెక్ట్స్ లెవల్లో ఉంటుంది. ఎప్పటిలాగే ఈ సారి సిరీస్ ప్రారంభానికి అంతకు మించిన హైప్ నెలకొంది. కట్ చేస్తే.. ఈ సారి ఈ మెగా టోర్నీ చప్పగా సాగుతుంది. ఇప్పటివరకు మూడు టెస్ట్ మ్యాచ్ లు గమనిస్తే రెండే పేర్లు వినిపిస్తాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ బుమ్రాతో ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్. మూడు టెస్టుల్లో కూడా ఆస్ట్రేలియా బ్యాటింగ్.. బుమ్రాకు మధ్య పోరు నడిచింది. మరోవైపు భారత బౌలర్లకు ట్రావిస్ హెడ్ కు మధ్య సమరం సాగింది.

బ్యాటింగ్ లో హెడ్.. బౌలింగ్ లో బుమ్రా మాత్రమే నిలకడగా రాణిస్తున్నారు. వీరిద్దరూ మినహాయిస్తే మిగిలిన వారందరూ ఈ టోర్నీలో విఫలమయ్యారు. ఇప్పటివరకు 5 ఇన్నింగ్స్ లు ఆడిన హెడ్.. రెండు సెంచరీలతో పాటు ఒక హాఫ్ సెంచరీ చేశాడు. సిరీస్ లో 3 టెస్టుల్లో 409 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్టులో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్ లో హెడ్ మినహాయిస్తే మిగిలిన ఆసీస్ బ్యాటర్లు విఫలమయ్యారు. తాజాగా ముగిసిన గబ్బా టెస్టులో 140 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.

హెడ్ తర్వాత 235 పరుగులతో రాహుల్ రెండో స్థానంలో నిలిచాడు. వీరిద్దరి మధ్య వ్యత్యాసం 174 పరుగులు ఉండడం విశేషం. మరోవైపు బుమ్రా.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 10.90 సగటుతో 21 వికెట్లు పడగొట్టి సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. పెర్త్‌లో ఐదు వికెట్లు.. బ్రిస్బేన్‌లో తొలి ఇన్నింగ్స్ లో ఆరు వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు సిరీస్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీలను నాలుగు సార్లు అవుట్ చేశాడు. బుమ్రా తర్వాత మిచెల్ స్టార్క్ 14 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. వీరిద్దరి మధ్య 7 వికెట్లు తేడా ఉంది. చివరి రెండు టెస్టులకైనా ఇరు జట్లు పోటాపోటీగా ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# అన్మోల్‌ప్రీత్ సింగ్ వీర విధ్వంసం.. 35 బంతుల్లో సెంచరీతో సరికొత్త రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో భారత యువ క్రికెటర్ అన్మోల్‌ప్రీత్ సింగ్ కు నిరాశే మిగిలింది. ఐపీఎల్ లో ఏ జట్టు కూడా అతన్ని తీసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. కట్ చేస్తే ఇప్పుడు ఆ ప్లేయర్ 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. పంజాబ్ కు చెందిన ఈ యువ క్రికెటర్ విజయ్ హజారే ట్రోఫీలో సంచలన ఇన్నింగ్స్ తో మెరిశాడు. 35 బంతుల్లో సెంచరీ చేసి లిస్ట్ ఎ క్రికెట్‌లో బంతుల పరంగా వేగవంతమైన వేగవంతమైన సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా నిలిచాడు. 2019 లో యూసఫ్ పఠాన్ 40 బంతుల్లో సెంచరీ చేసిన రికార్డ్ అన్మోల్‌ప్రీత్ సింగ్ బ్రేక్ చేశాడు. క్రికెట్ చరిత్రలో మూడో ఫాస్టెస్ట్ లిస్ట్-ఎ సెంచరీగా నిలిచింది. ఓవరాల్ గా ఈ రికార్డ్ ఆస్ట్రేలియా ఆటగాడు జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ పేరిట ఉంది. ఈ ఆసీస్ యువ బ్యాటర్ కేవలం 29 బంతుల్లోనే సెంచరీ చేశాడు. శనివారం (డిసెంబర్ 21) అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసిన ఈ పంజాబ్ బ్యాటర్.. ఓవరాల్ గా 45 బంతుల్లో 115 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ లో 12 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన అరుణాచల్ ప్రదేశ్‌తో 164 పరుగులకే ఆలౌట్ అయింది. 165 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ అన్మోల్‌ప్రీత్ సింగ్ ధాటికి కేవలం 12.5 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది.

# బోర్డర్‌లో స్టేడియం కట్టండి.. ఛాంపియన్స్ ట్రోఫీపై షెహజాద్ వింత సలహా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, తీవ్రవాదం, కాశ్మీర్ అంశాల్లో వివాదం నడుస్తుంది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ వేదికగా జరిగే ఏ క్రికెట్ మ్యాచల్లోనూ పాల్గొనటం లేదు ఇండియా జట్టు. 2023లో ఆసియా కప్ ను సైతం బహిష్కరించింది టీమిండియా. భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరగక 12 ఏళ్ళు దాటిపోయింది. ఓ వైపు ఇరు జట్ల అభిమానులు దాయాధి జట్ల మధ్య పోరు చూడాలని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ దశలో పాకిస్థాన్ మాజీ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ ఒక వింత సలహా ఇచ్చాడు. “భారత్, పాకిస్థాన్ సిరీస్ చూడడానికి బోర్డర్ లో ఒక స్టేడియం నిర్మించండి. పాకిస్థాన్ సరిహద్దు వైపు ఒక గేట్.. భారత సరిహద్దు వైపు ఒక గేట్ ఉంచండి. ఆయా దేశాల ఆటగాళ్లు తమ గేట్ ద్వారం గుండా వచ్చి వెల్తూ ఉంటారు”. అని అహ్మద్ షెహజాద్ ఒక పోడ్ కాస్ట్ లో తెలిపాడు. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని హైబ్రిడ్ మోడల్ విధానంలో నిర్వహించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆమోదం తెలిపింది. దీంతో భారత్ పాకిస్థాన్ లో పర్యటించకుండా తటస్థ వేదికపై మ్యాచ్ లు ఆడుతుంది. అదే సమయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సైతం భారత్ లో ఐసీసీ టోర్నీ నిర్వహిస్తే రానని ఐసీసీకి చెప్పింది. 2024 నుంచి 2027 మధ్యలో జరగబోయే ఐసీసీ ఈవెంట్‌లలో భారత్, పాకిస్తాన్ తమ అన్ని మ్యాచ్‌లను హైబ్రిడ్ మోడల్‌లో ఆడతాయని ఐసీసీ అధికారికరంగా ధృవీకరించింది. దీని ప్రకారం భారత్ లో జరగబోయే ఐసీసీ టోర్నీ కోసం పాకిస్థాన్ రాదు. అదే విధంగా పాకిస్థాన్ భారత్ లో పర్యటించదు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్ టీమిండియాకు వెళ్ళదు. 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ మెగా టోర్నీకి పాకిస్థాన్ భారత్ లో పర్యటించకుండా హైబ్రిడ్ మోడల్ (తటస్థ వేదికల్లో) మ్యాచ్ లు ఆడుతుంది.



పింక్ రంగులో కరిష్మా తన్నా యొక్క అందమైన పోజులు

# కిసిక్ బ్యూటీకి కసెక్కించే ఆఫరా?

ఒక్క ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది అన్నట్లు! ఒక్క పాట శ్రీలీల జీవితంలో ఓ కొత్త టర్నింగ్ నే తీసుకొస్తుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన ‘పుష్ప-2’ లోని కిసిక్ పాటతో పాన్ ఇండియాలో అమ్మడు ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. కిస్ కిస్ కిసిక్ అంటూ కుర్రాళ్లను ఓ ఊపు ఊపేసింది. అప్పటి వరకూ హీరోయిన్ గా సినిమాలు చేసిన అమ్మడు ఒక్క సారిగా ఐటం భామగా తెరపై కనిపించే సరికి కొత్త ఇమేజ్ ఫామ్ అయింది.

శ్రీలీల మంచి డాన్సర్ కావడంతో? ఆ ఛాన్స్ వరించింది. పాటలో అమ్మడి ఎక్స్ ప్రెషన్స్, హిప్ మూవ్ మెంట్స్ ప్రతీది యూత్కి పర్ఫెక్ట్ గా కనెక్ట్ అయింది. దీంతో శ్రీలీలకు ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ లో ఐటం పాటల్లో నర్తించే అవకాశాలే వస్తున్నాయని వినిపిస్తుంది. సొగసరిని రెండు బిగ్ ప్రొడక్షన్ హౌసెస్ ఐటం పాట కోసం అప్రోచ్ అయినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇదే నిజమైతే శ్రీలీల కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకున్నట్లే. బాలీవుడ్ లో ఐటం పాటలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశం వస్తే హీరోయిన్లే ఐటం భామలుగా మారిపోతారు. అలాగే ఐటం పాటలకంటూ కొంత మంది స్పెషలిస్ట్ లు ఉన్నారు. మలైకా అరోరా, జాక్వెలిన్ పెర్నాండేజ్, నోరా పటేహీ, మల్లికా షెరావత్ లాంటి వాళ్లు ఐటం భామలుగా ఎంతో ఫేమస్. కరీనా కపూర్, కత్రినా కైఫ్ లాంటి వాళ్లు ఐటం పాటల్లో నటించారు. వాళ్లను దాటి ఐటం పాట మరో భామకు రావడం అన్నది అంత సులభం కాదు. కానీ ఇప్పుడా బోర్డర్ ను శ్రీలీల దాటుతున్నట్లే కనిపిస్తుంది.

వచ్చిన అవకాశాల్ని వినియోగించుకోగల్గితే శ్రీలీల మార్కెట్ లో ఓ బ్రాండ్ గా మారిపోతుంది. మరి ఆ ఛాన్స్ తీసుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. అయితే శ్రీలీల పెద్ద హీరోయిన్ అవ్వాలని ఇండస్ట్రీకి వచ్చింది. హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేసింది. టాలీవుడ్ లో మంచి అవకాశాలు వస్తున్నాయి. మరి ఇలాంటిసమయంలో ఐటం పాటలకు రైట్ టైమ్ ? అన్నదా? ఆలోచించాల్సిన విషయమే.



## సౌత్ హీరోతో చేయాలంటే ఆమె డబుల్ డిమాండ్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com